కోటగిరి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో..
వీక్షించండి చానల్
NS99 CHANNEL
దగా స్థానంలో నిగా వేసే చానల్

దగా స్థానంలో నిఘా వేసే జాతీయ దిన పత్రిక

నీలగిరి శంఖారావం

సమగ్ర సమాచార దర్శిని

తెలుగు జాతీయ దినపత్రిక

నల్లగొండ | సంపుటి :05 | సంచిక :186 | ఎడిటర్ : కోటగిరి చంద్రశేఖర్ | శనివారం 14-11-2026 | పేజీలు : 4 | వెల : రూ. 3/-

బీర్ల ఐలయ్య బ్రోకర్ లెక్క మాట్లాడుతున్నడు : మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్



హైదరాబాద్ : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సింగరేణి ప్రాంతంలో మూడు మీటింగ్ విజయవంతం కావడంతో కాంగ్రెస్ నాయకులు ఓర్వలేక ఇష్టమున్నట్లు మాట్లాడుతున్నారని మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి , .బీ ఆర్ ఎస్ నేత ఒంటెద్దు నరసింహా రెడ్డితో కలసి ఆయన మాట్లాడారు. సింగరేణి కార్మికుల సమస్యలతో మాట్లాడగానే 34శాతం లాభాల వాటాను ప్రభుత్వం ప్రకటించిందని, ఆదిలాబాద్,నిర్మల్ రైతు గర్జనలో కూడా అత్య అద్భుతమైన ప్రసంగం చేశారని గుర్తుచేశారు.ప్రతిపక్ష నేతగా కేటీఆర్ ప్రజా సమస్యలపై హుందాగా మాట్లాడుతుండగా కాంగ్రెస్ నాయకుడు బీర్ల ఐలయ్య విప్ పదవి కోసం బ్రోకర్‌లా మాట్లాడుతున్నారని విమర్శించారు. మొన్న డిఫెండర్ కారు కొని అందరికీ దావత్ ఇచ్చాడని, ఇచ్చిన తర్వాత అది వైరల్ కావడంతో కొడుకు కొనిచ్చాడని మాట మార్చాడని దుయ్యబట్టారు. స్కూల్‌లో చదువుతున్న కొడుకు కారును ఎలా కొనిస్తాడని అనుమానం వ్యక్తం చేశారు. ఒక్క కంపెనీలో భూములు అమ్మి అనేక మందిని మోసం చేసినందుకే మోసగాడు, బ్రోకర్ అంటున్నానని వెల్లడించారు.కేసీఆర్ కట్టించిన యాదాద్రి ఆలయం చూపించి ప్రజలను మోసం చేసిన ఘనత బీర్లకే దక్కిందని పేర్కొన్నారు. రైతుల ఎండిన పంటలు పరిశీలించి వారికి నష్ట పరిహారం ఇచ్చే దమ్ము ప్రభుత్వానికి ఉందా అంటూ ప్రశ్నించారు. గడ్డం పెంచుకుంటే నాలాగా అవుతారా అంటు ఎగతాళి చేతున రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను తిప్పి కొట్టారు. ఓటు నోటు కేసులో దొంగలాగా చిక్కిన మీరు అలాంటి దొంగ లాగా కేటీఆర్ ఎందుకు అవుతాడని అన్నారు. భారత్ సమ్మిట్‌ను ప్రజల సొమ్ము తో ఎందుకు పెడుతున్నా రని విమర్శించారు. సమ్మిట్‌ల పేరిట ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తరువాత బిర్లా ఐలయ్య స్పెక్ట్రా మీద విచారణ జరిపిస్తామని స్పష్టం చేశారు.

నా ఫోన్ ట్యాప్ చేశారు.. మోది చర్చకు రావాలి

న్యూఢిల్లీ: తన ఫోన్ ట్యాప్ అయినట్లు కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీఆరోపించారు. తనపై నిఘా ఉన్న విషయం ప్రధాని మోదీకి తెలుసు అని పేర్కొన్నారు. మోదీ తనతో ముఖాముఖి చర్చకు రావాలని రాహుల్ సవాల్ విసిరారు. విదేశీ శక్తుల నియంత్రణలో ఎవరు ఉన్నారో తెలుస్తుందని, దేశ వ్యతిరేక కార్యకలాపాల్లో ఎవరు పాల్గొన్నారో తెలుస్తుందని రాహుల్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ తన ఎక్స్ అకౌంట్‌లో రాహుల్ గాంధీ వీడియోను పోస్టు చేసింది. మోదీయే తన ఫోన్ ట్యాప్ చేశారని రాహుల్ పేర్కొన్నారు.

సిద్దిపేటలో హరీశ్‌రావును ఓడిస్తాం..



సిద్దిపేట, తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) అధ్యక్షురాలు కవిత సిద్దిపేట జిల్లాలో పర్యటించారు. తన భర్తతో కలిసి పార్టీ నూతన కార్యాలయ నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ మాజీ సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ నేతలపై తీవ్ర విమర్శలు చేశారు. కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు నీటి మళ్లింపు వ్యవహారంపై సమగ్ర దర్యాప్తు జరపాలని డిమాండ్ చేశారు.కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు ప్రత్యేకంగా కెనాల్ ఉందా? లేదా? అన్న విషయాన్ని బీఆర్ఎస్ స్పష్టం చేయాలని కవిత ప్రశ్నించారు. మౌనంగా ఉన్నంత మాత్రాన నిజాలు అబద్ధాలు కావన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతితో తనకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. తప్పులను ప్రశ్నిస్తే తనపై ఎదురుదాడి చేయడమేంటని నిలదీశారు. తన అఫిడవిట్‌లో చూపిన ఆస్తుల కంటే ఒక్క రూపాయి ఎక్కువ ఉన్నా ప్రజలకు రాసిస్తానని సవాల్ చేశారు.

హరీశ్‌రావుపై తీవ్ర ఆరోపణలు..

చాలా ఏళ్లుగా కేసీఆర్, హరీశ్‌రావులకు ప్రజలు అవకాశం ఇచ్చారని, ఇప్పుడు తమకు అవకాశం ఇవ్వాలని కవిత కోరారు. వెంకటేశ్వర స్వామి ఆలయ స్థలానికి సంబంధించి ఐదు ఎకరాలను హరీశ్‌రావు, ఆయన అనుచరులు ఆక్రమించుకున్నారని ఆరోపించారు. సిద్దిపేటలో హరీశ్‌రావును ఓడించి తీరుతామని, ఆయనను ప్రజా జీవితం నుంచి తరిమివేస్తామని వ్యాఖ్యానించారు. ఈనెల 19న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సిద్దిపేటకు వస్తున్న నేపథ్యంలో హరీశ్‌రావుపై చర్యలు తీసుకునే వరకు కాంగ్రెస్ పార్టీని ప్రశ్నిస్తూనే ఉంటామని అన్నారు.

ఉచిత విద్య, వైద్యం లక్ష్యం..

సిద్దిపేట తన సొంత జిల్లాగా పేర్కొన్న కవిత.. ప్రజలకు ఉచిత విద్య, వైద్యం అందించడమే టీఆర్ఎస్ లక్ష్యమని తెలిపారు. ఉమ్మడి మెదక్ జిల్లాకు బీఆర్ఎస్ అన్యాయం చేసిందని విమర్శించారు. మల్లన్నసాగర్ భూ నిర్వాసితులకు ఇప్పటికీ పరిహారం అందలేదని ఆరోపించారు. సిద్దిపేట ప్రజలకు స్వాతంత్ర్యం రావాల్సిన అవసరం ఉందన్నారు. బీఆర్ఎస్ నేతలు ఆత్మపరిశీలన చేసుకున్న తర్వాత తన గురించి మాట్లాడాలని హితవు పలికారు.రాజకీయాలను ప్రక్షాళన చేసుకుని కొత్తవారికి అవకాశం ఇవ్వాలని ప్రజలకు పిలుపునిచ్చారు. రానున్న సిద్దిపేట మున్సిపల్ ఎన్నికల్లో టీఆర్ఎస్ జెండా ఎగురవేస్తామని కవిత ధీమా వ్యక్తం చేశారు.

ఎల్ నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు కేంద్ర సాయం కోరుతాం...



హైదరాబాద్: ఎల్ నినో ప్రభావంతో ఎదురయ్యే పరిస్థితులను ఎదుర్కొనేందుకు కేంద్ర ప్రభుత్వం నుంచి ఆర్థిక సాయం కోరతామని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఎల్ నినో పరిస్థితులను ప్రధాని నరేంద్ర మోదీ దృష్టికి తీసుకెళ్తామని వెల్లడించారు. ఈ నేపథ్యంలో భూగర్భ జలాల పరిస్థితిపై అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో భూగర్భ జలమట్టాలు తగ్గుతున్న ప్రాంతాలను గుర్తించి ముందస్తుగా అప్రమత్తం చేయాలని అధికారులకు సూచించారు. జలమట్టాల పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు.ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో నీటి లభ్యతపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. వర్షపు నీటిని ఒడిసిపట్టడం, భూగర్భ జలాలను పెంపొందించడం వంటి చర్యలను వేగవంతం చేయాలని ఉత్తమ్ సూచించారు. ఇందుకోసం తక్షణ చర్యలతో పాటు దీర్ఘకాలిక ప్రణాళికలను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. జల సంరక్షణకు సంబంధించి అధికారులు తమ సూచనలు, కార్యాచరణ ప్రణాళికలను అందించాలని కోరారు. ఈ అంశాలను ప్రధాని మోదీ దృష్టికి తీసుకెళ్లి కేంద్ర ఆర్థిక సహాయం కోరనున్నట్లు ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

విద్యా రంగంలో డిజిటల్ విప్లవం: కేంద్రీయ విద్యాలయ డ్యాష్‌బోర్డ్ ఆవిష్కరణ



న్యూఢిల్లీ,కేంద్ర విద్యాశాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి కేంద్రీయ విద్యాలయ సంగఠన్ మూడు ప్రధాన డిజిటల్ ఫ్లాగ్‌షిప్‌లను నవంబర్ 13న ప్రారంభించారు. వీటిలో ఏఐ ఇంటిగ్రేటెడ్ విద్యా సమీక్ష కేంద్ర విత్ ది సమీక్ష ఏఐ బాట్, కెవిఎస్–సంవాద్ పేరెంట్ కనెక్ట్ యాప్, కెవిఎస్ ఆలుమ్ని కనెక్ట్ పోర్టల్ ఉన్నాయి. టెక్నాలజీ ఆధారిత, పారదర్శక, సమర్థవంతమైన పరిపాలన దిశగా కేంద్రీయ విద్యాలయాలు తమ పాఠశాలల నెట్‌వర్క్‌లోని విద్యార్థుల హాజరు, విద్యా పనితీరు, మౌలిక సదుపాయాలను పర్యవేక్షించడానికి ఇవి ఉపయోగపడతాయి. విద్యార్థుల అభ్యసన ఫలితాలను పర్యవేక్షించి లోపాలను గుర్తించడంతో పాటు సకాలంలో స్పందించడానికి, తల్లిదండ్రులను భాగస్వామ్యం చేసేందుకు, పూర్వ విద్యార్థుల అనుభవాలను వివరించి, మార్గదర్శకత్వం ఇచ్చేందుకు ఈ డిజిటల్ పోర్టల్‌లు ఉపయోగపడతాయని మంత్రి ప్రహ్లాద్ జోషి పేర్కొన్నారు. విద్యావ్యవస్థను మరింత అనుసంధానంగా, ప్రతిస్పందించేది, ఉజ్వల భవిష్యత్తుకు తోడ్పడేందుకు ప్రధాన ముందడుగుగా నిలుస్తాయి అని మంత్రి అన్నారు.అన్ని తరగతులు, అన్ని ప్రాంతాలను కలుపుకొని ప్రతి కేంద్రీయ విద్యాలయంలో ఈ కార్యక్రమాన్ని విస్తరించాలని మంత్రి పిలుపునిచ్చారు. నిరంతర అభ్యసన విధానాన్ని అవలంబించాలని, ఫలితాలను అంచనా వేయాలని, మెరుగుపరచాల్సిన అంశాలపై దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు. టీచర్ల సామర్థ్యాన్ని, సమగ్ర శిక్షణ ఉపాధ్యాయ శిక్షణ సమాచారాన్ని పోర్టల్‌లో పొందుపరచాలని ఆదేశించారు. టీచర్ల శిక్షణ పనితీరు, గత శిక్షణ రికార్డులు, ఇంకా శిక్షణ అవసరాల వివరాలను ఈ డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లో పొందుపరచాలని తెలిపారు.

పేరెంట్ కనెక్ట్ యాప్

ఏఐ ఇంటిగ్రేటెడ్ విద్యా సమీక్ష కేంద్ర ద్వారా విద్యార్థులు, టీచర్లు, ఇతర సిబ్బంది హాజరు, అకడమిక్ పనితీరు, పాఠశాల మౌలికసదుపాయాలు, అడ్మిషన్ల గురించి సమాచారం తెలుసుకుంటుంది. ఈ సమాచారాన్ని విశ్లేషించి లోపాలను గుర్తించి, తీసుకోవాల్సిన చర్యలను సూచిస్తుంది. దీంతో సకాలంలో నిర్ణయాలు తీసుకోవడానికి వీలు కలుగుతుంది. కేవీఎస్ సమ్‌వాద్ పేరెంట్ కనెక్ట్ యాప్ ద్వారా విద్యార్థుల హాజరు, సిలబస్ పురోగతి, అకడమిక్ ఫలితాలు, అభ్యసన వనరులు, డిజిటల్ ఐడీ కార్డుల వివరాలను విద్యార్థుల తల్లిదండ్రులకు వివరిస్తారు. దీనిద్వారా విద్యార్థుల తల్లిదండ్రులకు పాఠశాలలు చేరువ అవుతాయి. అలాగే వారు విద్యార్థులు, టీచర్ల దినచర్యలు తెలుసుకోవచ్చు. విద్యార్థుల బోనఫైడ్, 'సిఈఏ' సర్టిఫికెట్, సెలవులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు.కేవీఎస్ ఆలుమ్ని పోర్టల్ పూర్వ విద్యార్థులతో మాట్లాడేందుకు వీలు కలుగుతుంది. దీనివల్ల వారి విజయాలు, అనుభవాలను పంచుకోవడంతో పాటు మెంటార్‌షిప్, కెరీర్ గైడెన్స్ అందిస్తారు.

పది రోజుల్లో ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేయాలి



నల్గొండ,ఖరీఫ్ ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను వేగవంతం చేసి రానున్న పది రోజుల్లో పూర్తి చేయాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అధికారులను ఆదేశించారు. నల్గొండ, నకిరేకల్ నియోజకవర్గాల్లో ధాన్యం ముందుగానే కొనుగోలు కేంద్రాలకు వస్తున్నందున ఈ రెండు ప్రాంతాల్లో ముందుగా కొనుగోళ్లు పూర్తి చేయాలని సూచించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్‌నాయక్, నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్‌రెడ్డితో కలిసి కలెక్టర్ బి. చంద్రశేఖర్, ధాన్యం సేకరణ అధికారులతో 2026-27 ఖరీఫ్ ధాన్యం కొనుగోళ్లపై సమీక్ష నిర్వహించారు.ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని మంత్రి ఆదేశించారు. ప్రతిరోజూ గంటపాటు ధాన్యం కొనుగోళ్లపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని కలెక్టర్‌కు సూచించారు. జిల్లాలో కొనుగోలు చేసిన ధాన్యాన్ని నిల్వ చేసేందుకు ప్రభుత్వ గోదాములను వినియోగిస్తున్నట్లు కలెక్టర్ వివరించారు. మహిళా సంఘాల ఆధ్వర్యంలో గోదాముల నిర్వహణకు ఇప్పటికే నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో వచ్చే రెండేళ్లలో జిల్లాకు అవసరమైన గోదాములను సిద్ధం చేయాలని మంత్రి సూచించారు.2028 జూన్ నాటికి ఎస్ఎల్‌బీసీ సొరంగం పూర్తయితే జిల్లాలో నాలుగు లక్షల ఎకరాల్లో పంటలు సాగయ్యే అవకాశం ఉందని మంత్రి పేర్కొన్నారు. అప్పటికి పెరిగే ధాన్యం దిగుబడులకు అనుగుణంగా నిల్వ సదుపాయాలు కల్పించాలని అధికారులకు సూచించారు.

ఎల్‌నినోపై ప్రజలకు అవగాహన కల్పించాలి

ఎల్‌నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని తాగునీరు, సాగునీటి వినియోగం, విద్యుత్ సరఫరా, ఆరుతడి పంటల సాగుపై ప్రజలకు అవగాహన కల్పించాలని మంత్రి సూచించారు. వచ్చే వర్షాకాలం వరకు ప్రాజెక్టులు, రిజర్వాయర్లలో అందుబాటులో ఉన్న నీటిని పొదుపుగా వినియోగించుకోవాల్సిన అవసరం ఉందని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం ఉన్న నీటి నిల్వలు తాగునీటి అవసరాలకే సరిపోతాయని, నీటి లభ్యత, అది ఎంతకాలం సరిపోతుందనే వివరాలను ప్రజలకు తెలియజేస్తున్నట్లు చెప్పారు. రైతులు ఆరుతడి పంటలు సాగు చేసేలా అవగాహన కల్పిస్తున్నామన్నారు.విద్యుత్ సరఫరాపై ఎస్‌పీడీసీఎల్ ఎస్ఈ శ్రీనివాసరావుతో మంత్రి సమీక్షించారు. జిల్లాలో ప్రస్తుతం రోజుకు 14 గంటలపాటు విద్యుత్ సరఫరా చేస్తున్నామని, ఎలాంటి ఇబ్బందులు లేవని ఎస్ఈ వివరించారు.

ఏటా 500 ఇందిరమ్మ ఇళ్లు

నల్గొండ పట్టణంలోని దేవరకొండ రోడ్డులో మామిళ్లగూడెం సమీపంలో 12 టవర్లతో ఇందిరమ్మ టవర్స్ నిర్మించనున్నట్లు మంత్రి తెలిపారు. ఒక్కో టవర్‌లో 40 ఇళ్ల చొప్పున మొత్తం 480 ఇళ్లు నిర్మించేందుకు ఆరు ఎకరాల భూమిని జిల్లా యంత్రాంగం ప్రతిపాదించగా, మంత్రి ఆమోదం తెలిపారు. వెంటనే ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని అధికారులను ఆదేశించారు. ఏడాదిలోగా ఇందిరమ్మ టవర్స్ నిర్మాణాన్ని పూర్తి చేయాలని సూచించారు. నల్గొండ పట్టణంలో ఇళ్లు లేని నిరుపేదలకు ఏటా 500 చొప్పున మొత్తం 2 వేల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని ప్రకటించారు.

డంపింగ్ యార్డు తరలింపునకు చర్యలు

చందనపల్లి డంపింగ్ యార్డును మరో ప్రాంతానికి తరలించేందుకు చర్యలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు. గ్రామాలు లేని ప్రాంతంలో వంద ఎకరాల స్థలాన్ని గుర్తించి నూతన డంపింగ్ యార్డు ఏర్పాటు చేయాలని సూచించారు. అవసరమైతే నగరపాలక సంస్థ ద్వారా రుణం తీసుకుని నిర్మాణం చేపట్టాలన్నారు. ఛాయా సోమేశ్వరస్వామి దేవాలయాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయనున్న నేపథ్యంలో అక్కడ పార్కు ఏర్పాటు, చెరువు కట్ట సుందరీకరణ, ఆలయ అభివృద్ధి, పానగల్ ఉదయసముద్రం నుంచి తాగునీటి సరఫరా అంశాలను పరిగణనలోకి తీసుకోవాలని తెలిపారు. ఈ అభివృద్ధి పనులకు ఆటంకం కలగకుండా డంపింగ్ యార్డును వెంటనే తరలించాలని కలెక్టర్‌ను ఆదేశించారు.

10 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి అంచనా

జిల్లాలో ఈ ఖరీఫ్ సీజన్‌లో 10 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా వేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఇందులో 7 లక్షల మెట్రిక్ టన్నుల సన్నధాన్యం, 2.35 లక్షల మెట్రిక్ టన్నుల దొడ్డుధాన్యం ఉంటుందని వివరించారు. ధాన్యం కొనుగోళ్ల కోసం 307 కేంద్రాలను ప్రతిపాదించగా, ఇప్పటికే 100 కేంద్రాలను ప్రారంభించి, 65 కేంద్రాల్లో కొనుగోళ్లు చేపట్టినట్లు చెప్పారు. ఇప్పటివరకు 55,174 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు చేరిందని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని ప్రభుత్వ గోదాముల్లో నిల్వ చేస్తున్నామని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు హఫీజ్ ఖాన్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, శిక్షణ సహాయ కలెక్టర్ శ్రీకాంత్‌రెడ్డి, పౌరసరఫరాలు, వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

నగర ప్రజలకు,సిబ్బందికి కృతజ్ఞతలు.. వీసీ సజ్జనార్ భావోద్వేగ సందేశం



హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్‌ను ప్రభుత్వం బదిలీ చేసింది. ఆయన స్థానంలో నూతన సీపీగా మహేశ్ భగవత్‌ను నియమించగా, సజ్జనార్‌ను విపత్తు నిర్వహణ, అగ్నిమాపక సేవల విభాగం డీజీగా నియమిస్తూ స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ డీజీగా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించింది. బదిలీ నేపథ్యంలో సజ్జనార్ సోషల్ మీడియా వేదికగా భావోద్వేగ వీడ్కోలు సందేశాన్ని పంచుకున్నారు.మ్యాప్‌లు చూడండి

సీఎం రేవంత్ రెడ్డికి, నూతన సీపీకి శుభాకాంక్షలు

గడచిన ఏడాది కాలం నా జీవితంలో ఎప్పటికీ మర్చిపోలేని ఒక అపురూపమైన ప్రయాణం. చారిత్రక హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా సేవ చేసే అవకాశాన్ని కల్పించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి, సీఎం రేవంత్ రెడ్డికి నా హృదయపూర్వక ధన్యవాదాలు అని సజ్జనార్ పేర్కొన్నారు. అలాగే, హైదరాబాద్ నూతన సీపీగా బాధ్యతలు స్వీకరించబోతున్న మహేశ్ భగవత్‌కు ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ ఏడాది కాలంలో నగర ప్రజలు నాపై, మా పోలీస్ వ్యవస్థపై చూపిన ప్రేమాభిమానాలు వెలకట్టలేనివి. మేము చేపట్టిన ప్రతి సంస్కరణనూ తమ సొంత కార్యక్రమంగా భావించి ఆదరించిన ప్రజలందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. మత సామరస్యానికి ప్రతీక మన హైదరాబాద్. శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా ప్రజలంతా కలిసిమెలిసి ప్రతి పండుగనూ ఘనంగా జరుపుకున్న తీరు నా మనసును కదిలించింది అని ఆయన అన్నారు.

గత ఏడాది కాలంలో చేపట్టిన కీలక సంస్కరణలు

ప్రజల క్షేమమే పరమావధిగా తాము చేపట్టిన పలు కీలక కార్యక్రమాలను సజ్జనార్ ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే ఆహార కల్తీపై 'హెచ్–ఫాస్ట్' ద్వారా కఠిన చర్యలు తీసుకున్నామని, ఫుడ్ సేఫ్టీ అధికారుల సహకారంతో భారీగా కల్తీ ఆహారాన్ని సీజ్ చేసి నిందితులను కటకటాల వెనక్కి నెట్టామన్నారు.



సంపాదకీయం

శనివారం 14-11-2026

అమెరికా టార్గెట్ గా హానీట్రాప్

చిప్ తయారీ దిగ్గజం ఎన్విడియా సీఈవో జెన్సన్ హువాంగ్ చుట్టూ వివాదం మరింత ముదురుతోంది. చైనా గూఢచర్య కార్యకలాపాలతో సంబంధాలున్నట్లు అనుమానిస్తున్న అలిస్ హువాంగ్‌తో ఆయనకు సన్నిహిత సంబంధాలున్నాయన్న ఆరోపణలపై సంస్థ స్వతంత్ర దర్యాప్తు ప్రారంభించింది. ఇందుకోసం ప్రముఖ అమెరికా న్యాయ సంస్థ వాచెల్, లిప్టన్, రోసెన్ అండ్ కట్జ్‌ను నియమించింది. మరోవైపు ఉద్యోగులతో జరిగిన అంతర్గత సమావేశంలో తన వ్యక్తిగత తప్పిదాన్ని అంగీకరించి, కుటుంబానికి కలిగించిన బాధకు హువాంగ్ క్షమాపణలు చెప్పినట్లు సమాచారం.గతంలో ఓపెన్‌ఏఐ, సేల్స్‌ఫోర్స్ వంటి దిగ్గజాల తరఫున వాదించిన ఈ న్యాయసంస్థ, హువాంగ్ వ్యవహారంపై లోతుగా దర్యాప్తు జరపనుంది. ఆర్థిక మోసాలు, క్రిమినల్ కేసులను వాదించడంలో అపార అనుభవం ఉన్న న్యూయార్క్ సదరన్ డిస్ట్రిక్ట్ మాజీ అటార్నీ జూన్ కిమ్ ఈ దర్యాప్తునకు నేతృత్వం వహించనున్నారు. గతంలో ఆయన న్యూయార్క్ సదరన్ డిస్ట్రిక్ట్‌లో తాత్కాలిక ఫెడరల్ అటార్నీగా పనిచేశారు. పెద్ద సంస్థలకు సంబంధించిన క్లిష్టమైన న్యాయపరమైన వ్యవహారాలు, దర్యాప్తుల్లో ఈ న్యాయ సంస్థకు అనుభవం ఉంది. 2021లో అప్పటి న్యూయార్క్ గవర్నర్ ఆండ్రూ క్యూమోపై వచ్చిన లైంగిక వేధింపుల ఆరోపణలపై జరిగిన విచారణలోనూ కిమ్ కీలక పాత్ర పోషించారు. ఇప్పుడు హువాంగ్ వ్యవహారంలోనూ స్వతంత్రంగా అన్ని అంశాలను పరిశీలించనున్నారు.ఎన్విడియా స్వతంత్ర డైరెక్టర్లతో కూడిన కమిటీ విచారణను పర్యవేక్షించనుంది. జాతీయ భద్రతకు సంబంధించిన అంశాలు, సంస్థ రహస్యాలు బయటకు వెళ్లినట్లు ప్రస్తుతం తమ వద్ద ఆధారాలు లేవని ఎన్విడియా ఇప్పటికే స్పష్టం చేసింది. అయినప్పటికీ అందుబాటులో ఉన్న సమాచారాన్ని బోర్డు సమగ్రంగా పరిశీలిస్తుందని తెలిపింది. ఈ విచారణకు హువాంగ్ పూర్తిగా సహకరిస్తారని వెల్లడించింది. ఇదే అంశంపై అమెరికా దర్యాప్తు సంస్థ ఎఫ్‌బీఐ కూడా విచారణ జరుపుతోంది. ఈ దర్యాప్తులో భాగంగా అలిస్ హువాంగ్‌ను విచారించే అవకాశం ఉందా లేదా అన్న దానిపై ఇంకా స్పష్టత రాలేదు.'ది న్యూయార్క్ టైమ్స్' కథనం ప్రకారం, ఆలిస్ హ్వాంగ్ అనే చైనా వ్యాపారవేత్త.. చైనా తరపున గూఢచర్యానికి పాల్పడుతున్నారని అమెరికా నిఘా అధికారులు అనుమానిస్తున్నారు.ఎన్విడియా సీఈఓ, దాని సహ వ్యవస్థాపకుడైన జెన్సన్ హ్వాంగ్‌తో ఆలిస్‌కు సన్నిహిత సంబంధం ఉందని అధికారులు భావిస్తున్నారు.హ్వాంగ్ తన భార్యకు నమ్మకద్రోహం చేసినట్లు అంగీకరించి, భార్యకు, పిల్లలకు క్షమాపణలు చెప్పారు.ఈ కథనాలపై ఎన్విడియా ఒక స్వతంత్ర దర్యాప్తును ప్రారంభించింది. అయితే, దీనివల్ల అమెరికా జాతీయ భద్రతకు ఎలాంటి ముప్పు వాటిల్లలేదని ఆ సంస్థ పేర్కొంది.ఈ విషయంపై ఎఫ్‌బీఐ కూడా దర్యాప్తు చేస్తోందని అధ్యక్షుడు డోనల్డ్ ట్రంప్ తెలిపారు. హ్వాంగ్‌తో తాను మాట్లాడినట్లు ట్రంప్ వెల్లడించారు.గూఢచర్యంలో అమెరికాను టార్గెట్‌గా చేసుకున్న చైనా ఇందుకోసం హ్వాంగ్‌ను పావుగా వాడుకున్నట్లు అనుమానాలు వ్యక్తమయ్యాయి..ది న్యూయార్క్ టైమ్స్' నివేదిక ప్రకారం గూఢచర్యం చేసే ఉద్దేశ్యంతో చైనా అగ్రశ్రేణి గూఢచార సంస్థ ఆలిస్ హ్వాంగ్‌ను నియమించుకుందని అమెరికా అధికారులు భావించారు. ఆమె ప్రస్తుతం ఎక్కడ ఉన్నారో తెలియదు.ఆలిస్ హ్వాంగ్‌కు జెన్సన్ హ్వాంగ్‌తో ఎలాంటి కుటుంబ సంబంధం లేదు. మార్చి– నవంబర్ 2023 మధ్య ఆమె సింగపూర్‌కు చెందిన డేటా సెంటర్ కంపెనీ మెగాస్పీడ్‌లో ఒక ఉన్నత పదవిని నిర్వహించారు. ఈ సంస్థ చైనాకు ఎన్విడియా చిప్‌ల రవాణాను సులభతరం చేసిందనే అనుమానం ఉండేది. అయితే, ఈ విషయంపై విచారణ జరిపి, ఆ ఆరోపణలు అవాస్తవమని తేలిందని ఎన్విడియా పేర్కొంది.మెగాస్పీడ్‌పై గతంలో వచ్చిన ఆరోపణలపై సింగపూర్ ప్రభుత్వం విచారణ జరుపుతోంది. ఆ ఆరోపణల ప్రకారం, ఉన్నత శ్రేణి ఎన్విడియా చిప్‌లపై అమెరికా విధించిన ఎగుమతి ఆంక్షలను ఆ కంపెనీ తప్పించుకోవడానికి ప్రయత్నించింది. ఈ విషయంపై వ్యాఖ్య కోసం మెగాస్పీడ్‌ను సంప్రదించింది.గత నెలలో, ప్రస్తుత నాయకత్వం ఈ ఆరోపణలను తీవ్రంగా పరిగణించిందని, అంతర్గత విచారణ జరిపేందుకు న్యాయ సలహాదారులను నియమించిందని ఆ కంపెనీ 'ది న్యూయార్క్ టైమ్స్'కు తెలిపింది.నిఘా పెట్టినప్పుడు ఆలిస్ హ్వాంగ్‌కు ఒక అమెరికా పౌరుడికి మధ్య సంభాషణలు జరిగినట్లు తేలింది. 'అన్‌మాస్కింగ్' అనే ప్రక్రియ ద్వారా పరిశోధించినప్పుడు ఆ వ్యక్తి జెన్సన్ హ్వాంగ్ అని గుర్తించారు.అయితే, హ్వాంగ్ లే అనే మరో పేరు కూడా ఉన్నా ఆలిస్ హ్వాంగ్ ఎలాంటి సమాచారాన్ని సేకరించి బీజింగ్‌కు పంపారు అన్నది స్పష్టంగా తెలియలేదు..అమెరికా గూఢచార అధికారులు లేవనెత్తిన ఆందోళనల గురించి తమ కంపెనీకి తెలుసా అని అడిగినప్పుడు, తమకు అలాంటి సమాచారం తెలియదని ఎన్విడియా ఖండించింది."ఒకవేళ మేం ఏదైనా నిజమైన ముప్పును ఎదుర్కొంటున్నట్లయితే, అమెరికా ప్రభుత్వం మాకు తెలియజేసి ఉండేదని భావిస్తున్నాం" అని ఎన్విడియా ప్రతినిధి బీబీసీతో అన్నారు.మరోవైపు ఈ గూఢచర్యం ఆరోపణలను చైనా తోసిపుచ్చింది. విదేశాంగ శాఖ ప్రతినిధి గ్వో జియాకున్ ఒక మీడియా సమావేశంలో "మేం ఇప్పటికే స్పందించాం. చైనా గూఢచర్యానికి సంబంధించిన ఈ ఆరోపణలు పూర్తిగా నిరాధారమైనవి. ఊహాగానాలపై ఆధారపడినవి. చైనా ప్రతిష్ఠను దెబ్బతీయడానికి ఉద్దేశించినవి" అని అన్నారు.ఆలిస్ హ్వాంగ్ చైనా కోసం గూఢచర్యం చేస్తున్నారని ఆరోపిస్తూ డోనల్డ్ ట్రంప్‌కు గత సంవత్సరమే నిఘా నివేదికలు అందాయని అక్టోబర్ చివరిలో 'ది న్యూయార్క్ టైమ్స్' కథనం రాసింది.మరోవైపు హ్వాంగ్ గురించి అడిగినప్పుడు అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో వ్యాఖ్యానించడానికి నిరాకరించారు.హ్వాంగ్ 1980ల ప్రారంభంలో ఒరెగాన్ స్టేట్ యూనివర్సిటీలో తన కాబోయే భార్య లారీ మిల్స్‌ను కలిశాడు. ఆ సమయంలో, వారిద్దరూ ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ చదువుతూ ఒకే ల్యాబ్‌లో పనిచేసేవారు.వారు ఎన్విడియాను సహ–స్థాపించడానికి సుమారు ఎనిమిది సంవత్సరాల ముందు, 1985లో వివాహం చేసుకున్నారు. వారికి మాడిసన్, స్పెన్సర్ అనే ఇద్దరు పిల్లలు ఉన్నారు. 2007లో, వారిద్దరూ జెహెచ్ అండ్ ఎల్ హ్వాంగ్ ఫౌండేషన్‌ను స్థాపించారు. ఎన్విడియా స్టాక్ ధరలో వేగవంతమైన పెరుగుదల కారణంగా, గత కొన్ని సంవత్సరాలుగా ఈ ఫౌండేషన్ ఆస్తులు గణనీయంగా పెరిగాయి. దీని విలువ 9 బిలియన్ డాలర్లకు పైగా ఉంటుందని అంచనా.ఈ ఫౌండేషన్ ఒరెగాన్ స్టేట్ యూనివర్సిటీ, స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీలలోని ఇంజనీరింగ్ ప్రోగ్రామ్‌లకు మిలియన్ల డాలర్లను విరాళంగా ఇచ్చింది. హ్వాంగ్ ఎప్పుడూ తనను తాను ఒక ఫ్యామిలీ మ్యాన్‌గా చూపించుకునేందుకు ప్రయత్నించేవారని హ్వాంగ్ బయోగ్రఫీ రచయిత స్టీఫెన్ విట్ చెప్పారు."ఆయన తన భార్యను పొగుడుతూ ఆమె గురించి చాలా మంచి విషయాలు చెబుతారు.

కేసీఆర్ స్థానంలో కేటీఆర్

హైదరాబాద్, తెలంగాణ రాజకీయ రంగంలో అధికార కాంగ్రెస్, ప్రధాన విపక్ష బీఆర్ఎస్ ల మధ్య మాటల యుద్ధం రోజురోజుకు మరింత పదునెక్కుతోంది. ముఖ్యంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మధ్య సాగుతున్న ప్రత్యక్ష వైరం ఇప్పుడు పరాకాష్టకు చేరింది. విధానాలు, పరిపాలనా లోపాల ఆధారంగా విమర్శలు చేసుకోవాల్సింది పోయి.. వ్యక్తిగత రూపం, గెటప్‌లు, హెయిర్ ట్రాన్స్‌ప్లాంటేషన్, గడ్డం పెంచడం వంటి అంశాల దాకా విమర్శలు వెళ్లడం తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.ఇటీవలి సభల్లో సీఎం రేవంత్ రెడ్డి.. గడ్డం పెంచినంత మాత్రాన ఎవరూ రేవంత్ రెడ్డి కా లేరు అని సెటైర్లు వేయడం, గతంలో కేటీఆర్ లుక్‌పై చేసిన వ్యాఖ్యలు కాంగ్రెస్–బీఆర్ఎస్ శ్రేణుల మధ్య పగను మరింత పెంచాయి. అయితే, ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న నేత, ప్రతిపక్షంలో ఉన్న ఒక నాయకుడి వ్యక్తిగత ఇమేజ్‌పై ఇంతలా దృష్టి సారించి దాడి చేయడం వెనుక బలమైన రాజకీయ లెక్కలు ఉన్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ వ్యూహంలో మొదటి ప్రధాన కోణం ? ప్రత్యర్థి గుర్తింపు. బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ప్రత్యక్ష రాజకీయాల్లో, మీడియా ముందుకు రావడం గణనీయంగా తగ్గించారు. అసెంబ్లీలో లేదా ప్రజాక్షేత్రంలో బీఆర్ఎస్ తరఫున కేటీఆర్, హరీష్ రావులే ప్రధానంగా గళం విప్పుతున్నారు. ఈ క్రమంలో కేసీఆర్ స్థానంలో బీఆర్ఎస్ ప్రధాన ముఖంగా కేటీఆర్‌ను రేవంత్ రెడ్డి స్వయంగా గుర్తించినట్లేనని పొలిటికల్ పండితులు అంచనా వేస్తున్నారు. కేటీఆర్‌నే తన ముఖాముఖి ప్రత్యర్థిగా ఎంచుకోవడం ద్వారా, ఇతర నాయకులను పక్కకు నెట్టి పోరును రేవంత్ వర్సెస్ కేటీఆర్ గా మలచడం కాంగ్రెస్ వ్యూహంలో భాగం.ప్రతిపక్ష నేతగా కేటీఆర్ లేవనెత్తే అడ్మినిస్ట్రేటివ్ వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికి వ్యక్తిగత విమర్శలు ఒక అస్త్రంగా పనిచేస్తాయి. కేటీఆర్ ఇమేజ్, ఆయన బాడీ లాంగ్వేజ్‌ను టార్గెట్ చేయడం ద్వారా ఆయన ప్రతిష్టను దెబ్బతీయడం, డిఫెన్స్‌లోకి నెట్టడం మరియు మానసికంగా ఆయన విశ్వాసాన్ని దెబ్బతీయడమే లక్ష్యంగా ఈ పర్సనల్ ఎటాక్స్ సాగుతున్నాయనే అభిప్రాయం ఉంది. అదే సమయంలో, తెలంగాణ సంప్రదాయ రాజకీయాల్లో మాస్ ఇమేజ్‌కి పెద్దపీట ఉంటుంది. కేటీఆర్ అర్బన్, కార్పొరేట్ లుక్‌కు భిన్నంగా తన పక్కా మాస్, తెలంగాణ రఫ్ అండ్ టఫ్ ఇమేజ్‌ను బలంగా చాటుకోవాలని రేవంత్ ప్రయత్నిస్తున్నారు. నేను కేడర్ నుంచి వచ్చిన మాస్ లీడర్‌ను, కేటీఆర్ అలా కాదు అనే సందేశాన్ని ప్రజల్లోకి పంపడానికే ఆయన ఈ తరహా పోలికలను తీసుకొస్తున్నారు.అయితే, ఈ విమర్శల నాణేనికి మరోవైపు కూడా ఉంది. ప్రతిపక్షం లేవనెత్తే మూసీ ప్రక్షాళన, గ్యారెంటీ అస్యూరెన్స్‌లు, విద్యుత్, నీటి సమస్యలు వంటి విధానపరమైన ప్రశ్నలకు సమాధానం ఇవ్వకుండా, వ్యక్తిగత అంశాలపై పడటం కాంగ్రెస్ ప్రభుత్వ డిఫెన్సివ్ మైండ్ సెట్‌ను చూపుతోందని బీఆర్ఎస్ ఎదురుదాడి చేస్తోంది. పరిపాలనాంశాలపై కంటే ఇలాంటి వ్యక్తిగత పోరు ఎక్కువైతే, అది చివరికి ప్రజా సమస్యల చర్చను పక్కదారి పట్టిస్తుంది. రేవంత్ రెడ్డి వేస్తున్న ఈ వ్యక్తిగత బాణాలు కేటీఆర్‌ను సైకలాజికల్‌గా దెబ్బతీసేందుకు వేసిన స్కెచ్ కావచ్చు, లేదా కేసీఆర్ లేని లోటును కేటీఆర్‌కు అప్పగిస్తూ ఆయన్ను ప్రధాన ప్రత్యర్థిగా నిలబెట్టే వ్యూహం కావచ్చునని అంచనా వేస్తున్నారు.

ప్రత్యేక వ్యూహాలతో గ్రౌండ్ వర్క్

తెలంగాణ రాజకీయాల్లో ప్రస్తుతం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల వేడి తారాస్థాయికి చేరుకుంటోంది. అధికార, ప్రతిపక్ష పార్టీలు ఈ ఎన్నికలను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నాయి. ఏమాత్రం అవకాశం ఇవ్వకుండా ప్రత్యర్థులపై పైచేయి సాధించాలని పావులు కదుపుతున్నాయి. అయితే, అందరికంటే ముందుగానే అలర్ట్ అయ్యి, ప్రత్యేక వ్యూహాలతో గ్రౌండ్‌వర్క్ ప్రారంభించిన ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్‌లో మాత్రం ఇప్పుడు సరికొత్త చర్చ



నడుస్తోంది. పార్టీ అధినాయకత్వం ఎంత గట్టిగా ప్లాన్ చేసినా, క్షేత్రస్థాయిలో ఇన్చార్జుల నుంచి వస్తున్న స్పందన మాత్రం గులాబీ బాస్‌లకు షాకిస్తోంది. ఈ రెండు పట్టభద్రుల స్థానాల పరిధిలోని దాదాపు 40 నుంచి 50 అసెంబ్లీ నియోజకవర్గాల్లో విస్తృతంగా పర్యటించాలని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ భావించారు. పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమం ఊపందుకునేలా ప్రతి నియోజకవర్గంలోనూ ఒక భారీ సన్నాహక సమావేశం ఏర్పాటు చేయాలని, తాను స్వయంగా వాటికి హాజరవుతానని కూడా ఆయన స్పష్టం చేశారు. కానీ, ఆచరణలోకి వచ్చేసరికి ఆ ప్లాన్‌కు అనూహ్యంగా బ్రేక్ పడింది. అభ్యర్థి ఎవరో ఖరారు కాకుండా నియోజకవర్గ స్థాయి సన్నాహక సమావేశాలు పెట్టడం కష్టమని, పైగా ఈ భారాంతా తమ భుజాల మీదే వేసుకోవడం ఇబ్బందికరమని ఇన్చార్జులు భావిస్తున్నట్లు పార్టీ వర్గాల్లో జోరుగా చర్చ సాగుతోంది. నియోజకవర్గాల వారీగా సన్నాహక సమావేశాలు అంటే మాటలు కాదని గులాబీ నేతలు లెక్కలు వేస్తున్నారు. భారీ హాల్స్ బుకింగ్స్, కార్యకర్తలకు భోజనాలు, ఇతర ఏర్పాట్ల కోసం తడిసిమోపెడవుతుందని వారు ఆందోళన చెందుతున్నారు. కేవలం రెండు మూడు నెలల క్రితమే ఎస్ఐఆర్ సన్నాహక సమావేశాల పేరుతో తాము భారీగా ఖర్చు పెట్టామని, అప్పట్లో కేటీఆర్, హరీష్ రావుల పర్యటనల కోసం జేబులు గుల్ల చేసుకున్నామని నేతలు వాపోతున్నారట. ఇప్పుడు మళ్లీ ఎమ్మెల్సీ ఎన్నికలంటూ భారీ సభలు పెట్టి లక్షల రూపాయలు ఖర్చు పెట్టే ఆర్థిక పరిస్థితి లేదని, "డబ్బులేమన్నా ఊరికే వస్తున్నాయా?" అంటూ ఇన్చార్జులు అంతర్గతంగా పెదవి విరుస్తున్నట్లు సమాచారం. ఖర్చుల భయంతో పాటు రాబోయే రోజుల్లో జరిగే నియోజకవర్గాల పునర్విభజన అంశం కూడా నేతలను వెనకడుగు వేసేలా చేస్తోంది. భవిష్యత్తులో తమ పరిధిలో ఏయే మండలాలు ఉంటాయో, ఏవి మారుతాయో ఇప్పుడే స్పష్టత లేని పరిస్థితుల్లో.. కేవలం ఓటర్ల నమోదు కోసం ఇప్పుడు భారీగా ఖర్చు పెట్టడం దండుగ మారి పనేనని నేతలు భావిస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికలకు ఇంకా రెండేళ్ల సమయం ఉందన్న ఆలోచనతో, ఇప్పటికప్పుడు భారీగా నిధులు ఖర్చు చేయడం అనవసరమని అధిష్టానానికి తేల్చిచెప్పినట్లు గులాబీ శిబిరంలో గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇక ఇన్చార్జుల నుంచి స్పందన మందగించడాన్ని గమనించిన అధిష్టానం కూడా పరిస్థితిని అర్థం చేసుకున్నట్లు తెలుస్తోంది. భారీ సభలు, ఆర్భాటాలకంటే కేవలం ఓటర్ల నమోదు ప్రక్రియే ముఖ్యమని భావించి పెద్ద ఎత్తున సమావేశాలు పెట్టాలనే ఆలోచనను పక్కనపెట్టింది. నియోజకవర్గాల వారీగా కాకుండా, మండల స్థాయిలోనే సింపుల్‌గా సమావేశాలు నిర్వహించు కోవాలని గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం. మరోవైపు, ముందుగా అభ్యర్థిని ప్రకటించి, ఆ తర్వాత మీటింగ్‌లు పెడితేనే క్యాడర్‌లో జోష్ వస్తుందని, లేదంటే అనవసర ప్రయాస అవుతుందనే వాదనకు పార్టీ పెద్దలు కూడా సుముఖత చూపినట్లు తెలుస్తోంది. మొత్తానికి, డబ్బుల్లేవ్ అంటూ ఇన్చార్జులు చూపిన నిరాసక్తత ఇప్పుడు బీఆర్ఎస్ వ్యూహాత్మక సర్దుబాట్లకు కారణమవుతోంది.

ఎమ్మెల్యేల లెక్కలు తీస్తున్న చంద్రబాబు



విజయవాడ,ఆంధ్రప్రదేశ్ స్థానిక సంస్థల మున్సిపల్, జడ్పీటీసీ ఎన్నికలలో ఎన్డీయే కూటమి అత్యధిక స్థానాలను కైవసం చేసుకుని జయకేతనం ఎగురవేసినప్పటికీ, కొన్ని కీలకమైన జడ్పీటీసీ స్థానాలతో పాటు ఒక ప్రతిష్టాత్మక మేయర్ పీఠాన్ని సైతం చేజార్చుకోవడం తెలుగుదేశం పార్టీ అధినాయకత్వాన్ని గ్రాఫ్ంతికి గురిచేసింది. ఓటమి పాలైన ప్రాంతాల్లో నిర్వహించిన ప్రాథమిక సమీక్షల అనంతరం.. ఈ పరాజయాలకు ప్రధాన కారణం ప్రత్యర్థుల బలం కాదని, స్థానిక ఎమ్మెల్యేల ఏకపక్ష, బాధ్యతారహిత వ్యవహారశైలేనని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఒక స్పష్టమైన నిర్ధారణకు వచ్చినట్లు తెలుస్తోంది.నియోజకవర్గాల్లో కొందరు ఎమ్మెల్యేలు ప్రదర్శించిన స్వయంకృత అపరాధాలు పార్టీ గెలుపు అవకాశాలను దారుణంగా దెబ్బతీశాయన్న వాస్తవాన్ని అధిష్టానం తీవ్రంగా పరిగణిస్తోంది. టికెట్ల కేటాయింపు ప్రక్రియలో క్షేత్రస్థాయిలో అసలైన ప్రజామోదం ఉన్న గెలుపు గుర్రాలను, ఏళ్ల తరబడి పార్టీ జెండా మోసి శ్రమించిన నిబద్ధత కలిగిన విధేయులను పూర్తిగా పక్కనబెట్టారు. దీనికి బదులుగా, తమ వ్యక్తిగత ప్రయోజనాలకు, ఆర్థిక లావాదేవీలకు అనుకూలంగా ఉండే సొంత కోటరీ నాయకులకే పెద్దపీట వేయడం వల్ల పలు కీలక స్థానాల్లో తీవ్ర ప్రతికూల ఫలితాలు ఎదురయ్యాయి. ఎమ్మెల్యేల ఈ ఏకపక్ష వైఖరి కారణంగా దశాబ్దాలుగా పార్టీకి అండగా నిలిచిన ద్వితీయ శ్రేణి నేతలు, కేడర్ తీవ్ర నిరాశకు గురయ్యారు. కొన్ని చోట్ల ఈ అసంతృప్తి రెబల్ అభ్యర్థులు బరిలోకి దిగడానికి దారితీయగా, మరికొన్ని చోట్ల క్షేత్రస్థాయి నేతలు ఎన్నికల ప్రచారానికి దూరంగా ఉండి నిశ్శబ్ద నిరసన తెలిపారు. పార్టీ అంతర్గత వర్గపోరు , నియోజకవర్గ స్థాయి కోటరీ గ్రూపుల వల్లే హస్తగతమవ్వాల్సిన పీఠాలు చేజారిపోయామని, అధికారంలో ఉన్నామనే అహంకారంతో ప్రవర్తించిన ఎమ్మెల్యేలే ఈ నష్టానికి బాధ్యులని సర్వే నివేదికలు స్పష్టం చేస్తున్నాయి.ఇలాంటి స్వార్థపూరిత పరిస్థితుల్లో ఆయా నియోజకవర్గాల్లో సదరు ఎమ్మెల్యేలను రానున్న రోజుల్లో పక్కన పెట్టడం దాదాపు ఖాయమనే ప్రచారం పార్టీ వర్గాల్లో తీవ్ర ఊపందుకుంది. కేవలం హెచ్చరికలు జారీ చేసి వదిలేసే సంప్రదాయానికి ఈసారి స్వస్తి పలకాలని చంద్రబాబు గట్టిగా నిర్ణయించుకున్నారు. ప్రజాభిప్రాయాన్ని తక్కువగా అంచనా వేసి, పార్టీ ప్రతిష్టకు మచ్చతెచ్చిన ప్రాంతాల్లో తక్షణమే ప్రత్యామ్నాయ నాయకత్వాన్ని సిద్ధం చేసే దిశగా అధిష్టానం తన అంతర్గత ప్రక్రియకు తెరతీసింది. ఈ క్రమంలోనే ఓటమి పాలైన నియోజకవర్గాల్లో అసమ్మతి నేతలతో ప్రత్యక్షంగా మాట్లాడేందుకు, ఇన్చార్జులను నియమించేందుకు ప్రత్యేక నివేదికలు సేకరిస్తున్నారు. వచ్చే సాధారణ ఎన్నికలకు ఇంకా సమయం ఉన్నప్పటికీ, ఇప్పట్నుంచే పనితీరు సరిగా లేని, సొంత అజెండాతో పనిచేసే ఎమ్మెల్యేలకు ప్రత్యామ్నాయంగా బలమైన ఇన్చార్జులను లేదా సమన్వయకర్తలను రంగంలోకి దించనున్నారు. అధికారంలో ఉన్నాం కదా అని ఏకపక్షంగా వ్యవహరిస్తే భవిష్యత్తులో సీటు ఊడుతుందనే కఠిన సందేశాన్ని ఈ చర్య ద్వారా సమగ్రంగా పంపాలని భావిస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలు టీడీపీ అధిష్ఠానానికి ఒక రకమైన హెచ్చరిక లాంటివి. విజయాల ఉత్సాహంలో మునిగిపోకుండా, ఓటమికి కారణమైన ఎమ్మెల్యేలపై నిరక్షరస్యంగా ఉక్కుపాదం మోపడం ద్వారా మాత్రమే పార్టీ క్రమశిక్షణను పునరుద్ధరించగలరు. కష్టకాలంలో నిలబడిన విధేయులకు స్థానం కల్పిస్తూ, స్వార్థ రాజకీయాలు చేసే ఎమ్మెల్యేలకు చెక్ పెడితేనే రాబోయే రోజుల్లో టీడీపీ తన క్షేత్రస్థాయి పునాదులను మరింత పటిష్టం చేసుకోవాలని నిర్ణయించుకుంది.

వారికి టిక్కెట్లు కష్టమేనా

స్థానిక సంస్థల ఎన్నికలపై చంద్రబాబు కొందరి ఎమ్మెల్యేలపై అసంతృప్తితో ఉన్నారు. ఆయన మంత్రి వర్గం సమావేశంలో చేసిన వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనం. ప్రజలు కూటమి ప్రభుత్వం వైపునకు మొగ్గు చూపుతున్నప్పటికీ కొందరి కూటమి నేతల వైఖరి కారణంగానే ఓటమి పాలయ్యామని చంద్రబాబు అనడం చూస్తే రానున్న ఎన్నికల్లో ఈ స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటమికి బాధ్యులైన ఎమ్మెల్యేలకు టిక్కెట్లు దక్కే అవకాశం కనిపించడం లేదు. మరొకవైపు రెబల్స్ గా పోటీ చేసి తిరిగి తమ పార్టీ వైపు తిరిగి రావాలని భావించే వారికి కూడా చంద్రబాబు స్పష్టమైన సంకేతాలు పంపారు. కూటమి ఆదేశాలను ధిక్కరించి నామినేషన్లు వేసి గెలిచినా వారిని పార్టీలోకి చేర్చుకోబోమని తెలిపారు. దీన్ని బట్టి చంద్రబాబు ఎంత సీరియస్ గా ఉన్నారో చెప్పకనే తెలుస్తోంది.ఎన్నికల సమాచారం చూడండి . ఇటీవల మీడియా సమావేశం ఆంధ్రప్రదేశ్ స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన కూటమి ఘన విజయంపై సంతృప్తి వ్యక్తం చేశారు. అయితే, అనంతపురం మేయర్ ఎన్నిక ఓటమి మరియు కొన్ని ఏజెన్సీ, గ్రామీణ ప్రాంతాల్లో ఆశించిన ఫలితాలు రాకపోవడంపై ఆయన అసహనం వ్యక్తం చేస్తూ లోతుగా సమీక్షిస్తామని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా కూటమికి 58.90 శాతం ఓట్లు వచ్చాయని, పట్టణ ప్రాంతాల్లో 94 శాతం స్ట్రైక్ రేట్‌తో 9 పట్టణ స్థానిక సంస్థలు కూటమికే దక్కాయని చంద్రబాబు పేర్కొన్నారు.రెండున్నరేళ్ల అభివృద్ధి, సంక్షేమ పాలనకు ప్రజలు ఇచ్చిన గౌరవంగా ఈ ఫలితాలను తెలిపారు. అయినా తాము ఆశించినట్లుగా ఫలితాలు రాలేదని చంద్రబాబు భావిస్తున్నారు. విపక్ష వైసీపీకి కొంత అనుకూల వాతావరణం ఏర్పడిందన్న భావన కలగడానికి స్థానిక ఎమ్మెల్యేలే కారణమని చంద్రబాబు అభిప్రాయపడుతున్నారు. గన్నవరం తో పాటు మరికొన్ని కీలక నియోజకవర్గాల్లో పార్టీ ఓటమికి గల కారణాలను కూడా చంద్రబాబు తెలుసుకుంటున్నారు. మ్యాప్‌లు రాష్ట్రవ్యాప్తంగా కూటమి ప్రభంజనం వీచినప్పటికీ, అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ఎన్నికలో వైఎస్సార్సీపీ అభ్యర్థి 5,981 ఓట్ల మెజారిటీతో గెలవడంపై చంద్రబాబు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. బలంగా ఉన్న ప్రాంతంలో ఓడిపోవడాన్ని తేలికగా తీసుకోబోమని,

ఒకటి, రెండు రోజుల్లో ఫైనల్ రౌండ్ ఎన్నికలు

విజయవాడ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో స్థానిక సంస్థల సమరం తుది ఘట్టానికి చేరుకుంది. ఇప్పటివరకు జరిగిన మున్సిపాలిటీ, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో రాష్ట్రంలో అధికారంలో ఉన్న ఎన్డీయే కూటమి తిరుగులేని విజయాన్ని సాధించి పట్టణ, ప్రాంతీయ సంస్థలలో తమ ఆధిపత్యాన్ని నిరూపించుకోగా, ఇప్పుడు అందరి దృష్టి గ్రామీణ గ్రామ పంచాయతీ ఎన్నికలతో పాటు న్యాయపరమైన ఆటంకాల వల్ల నిలిచిపోయిన పెండింగ్ పురపాలక ఎన్నికలపై పడింది. రాష్ట్రంలోని మొత్తం 123 అర్బన్ లోకల్ బాడీస్‌లో 100 స్థానాల్లో ఇప్పటికే ఎన్నికల ప్రక్రియ విజయవంతంగా ముగిసి ప్రజాప్రతినిధులు కొలువుదీరగా, మిగిలిన 23 పట్టణ స్థానిక సంస్థల్లో క్లియరెన్స్ లభించడంతో రాష్ట్ర ఎన్నికల సంఘం సమరానికి వేగంగా అడుగులు వేస్తోంది.రాష్ట్రంలో కోర్టు చిక్కులు, సరిహద్దుల విభజన , సాంకేతిక వివాదాల కారణంతో నిలిచిపోయిన 3 కార్పొరేషన్లు, 20 మున్సిపాలిటీలలో గతంలో విధించిన స్టేలు తొలగిపోవడంతో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠ నాయకత్వంలోని ఎస్ఈసీ వేగంగా సన్నాహాలు చేస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 13,000 గ్రామ పంచాయతీల ఎన్నికలతో పాటు ఈ పెండింగ్ అర్బన్ బాడీల ఎన్నికలను కూడా జాప్యం లేకుండా నిర్వహించేలా ఓటర్ల జాబితాల ప్రక్రియను, పోలింగ్ కేంద్రాల రిజర్వేషన్ సవరణలను వేగవంతం చేస్తున్నారు. ఇప్పుడు ఎన్నికలు జరగబోయే ఈ 23 పట్టణ స్థానిక సంస్థలు కూడా క్షేత్రస్థాయి రాజకీయాల్లో అత్యంత ప్రాధాన్యత కలిగినవి. ముఖ్యంగా కాకినాడ, రాజమండ్రి , శ్రీకాకుళం వంటి కీలక ప్రాంతాలు , కొన్ని నగర పంచాయతీలలో ఎన్నికల ప్రక్రియ పూర్తి కావడం వల్ల ఆయా పట్టణాల్లో ప్రత్యక్ష పాలన ముగిసి, ప్రజాప్రతినిధుల పాలన అందుబాటులోకి రానుంది. స్థానిక అభ్యర్థులు ఇప్పటికే తమ ప్రచార వ్యూహాలకు పదును పెడుతున్నారు.పంచాయతీ సమరం క్షేత్రస్థాయి రాజకీయాన్ని మరింత వేడెక్కించనుంది. సర్పంచ్, వార్డు మెంబర్ పదవులకు పార్టీ గుర్తులతో సంబంధం లేకుండా ఎన్నికలు జరుగుతున్నప్పటికీ, గ్రామ

ముందున్న మొసళ్ల పండుగ



విజయవాడ, ఆంధ్రప్రదేశ్ స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలపై కూటమి ఎంతో జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. అధిక స్థానాల్లో కూటమి విజయం సాధించినప్పటికీ ముందున్న సవాళ్లు మరియు క్షేత్రస్థాయి బాధ్యతలు మరింత పెద్దవని చెప్పవచ్చు. ఎన్నికల్లో గెలవడం ఒక ఎత్తయితే, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చి వారి నమ్మకాన్ని నిలబెట్టుకోవడం మరో ఎత్తు. అలాగే రానున్న రెండున్నరేళ్ల సమయం అత్యంత కీలకం. చివరి ఏదాది ఎన్నికల ఏడాది. ఇక మిగిలింది ఏడాదిన్నర మాత్రమే. ఈ ఏడాదిన్నర మాత్రమే కూటమి ప్రభుత్వానికి సమయం ఉంది. ఈ ఏడాదిన్నర కాలం కూటమికి కీలకమనే చెప్పాలి. ఎందుకంటే స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాల్లో కూటమి విజయం సాధించినప్పటికీ పోలింగ్ శాతం పెరగకపోవడం ఆందోళన కలిగించే అంశమే. అందుకే రానున్న రెండున్నరేళ్లు కూటమి ప్రభుత్వం అనేక అంశాలపై దృష్టిపెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. జాగ్రత్తపడకపోతే అంతే హామీల అమలు... సూపర్ సిక్స్ హామీల అమలు పెద్ద టాస్క్ అని చెప్పాలి. కూటమి అధికారంలోకి రావడానికి ప్రధాన కారణమైన 'సూపర్ సిక్స్' పథకాలను పూర్తి స్థాయిలో, నిరంతరాయంగా ప్రజల్లోకి తీసుకెళ్లడం పెద్ద సవాల్. రాష్ట్రం ఎదుర్కొంటున్న ఆర్థిక లోటును అధిగమిస్తూ, ఒకవైపు సంక్షేమ పథకాలను, మరోవైపు అభివృద్ధి పనులను సమన్వయం చేసుకోవడం కత్తిమీద సాము లాంటిది. స్థానిక సంస్థలలో గెలిచినంత మాత్రాన సరిపోదు. సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలకు తగిన నిధులు కేటాయించి, గ్రామ మరియువార్డు స్థాయిల్లో మౌలిక వసతుల రోడ్లు, తాగునీరు, డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధిని పరుగులు పెట్టించాల్సి ఉంటుంది. నిరుద్యోగ సమస్యను పరిష్కరించేందుకు కొత్త పరిశ్రమలను ఆకర్షించడం, ఐటీ రంగ అభివృద్ధి మరియు ఉద్యోగ నియామకాలు వేగవంతం చేయాలి. కేవలం ఎన్నికల విజయాల సంబరాలకే పరిమితం కాకుండా, రాబోయే రోజుల్లో క్షేత్రస్థాయిలో పాలనను ఎంత సమర్థవంతంగా అందిస్తారనే దానిపైనే కూటమి భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది. 2019 ఎన్నికలలోనూ చంద్రబాబు తాను చేసిన అభివృద్ధి, సంక్షేమం ఒద్దును పడేస్తుందని గట్టిగా భావించారు. కానీ బొమ్మ తిరగబడిందన్న విషయం గుర్తుంచుకోవాలి. ప్రతిపక్ష వైసీపీ బలం ఏ మాత్రం తగ్గలేదన్నది కూడా సుస్పష్టం. అలాగే 2024 ఎన్నికలకు ముందు జగన్ కూడా స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలను చూసి మురిసిపోయారు. కానీ ఆ రోజు ఎన్నికల్లో ప్రజలు దిమ్మతిరిగే తీర్పు ఇచ్చారు. పదకొండు సీట్లకే పరిమితం చేశారు. చేసిన మంచి పనులు చెప్పుకోవడం మంచిదే అయినా..ప్రజలు కేవలం వాటిని చూసే గెలిపిస్తారని అనుకోవడం మాత్రం ఊహాజనితమే. గత కొన్ని ఎన్నికల నుంచి ప్రజలు అదేరకమైన తీర్పు చెబుతూ వస్తున్నారు. కూటమి ప్రభుత్వం చేసిన మంచి పనులను చెప్పుకోవడంతో పాటు తమ ప్రభుత్వంలో ఉన్న లోటు పాట్లను కూడా సరిదిద్దుకోవాల్సి ఉంటుంది. ఎమ్మెల్యేలపై అసంతృప్తి, అవినీతి వంటివి సాధారణ ఎన్నికల్లో బలంగా పనిచేస్తాయని చెప్పక తప్పదు. మరొకవైపు ప్రజల కొనుగోలు శక్తి కూడా పెరగాల్సి ఉంటుంది. కేవలం పింఛన్లు పంపిణీ చేశామని చెప్పుకుంటే సరిపోదు. వారికి ఎప్పటికప్పుడు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ఆర్థికంగా ఆదుకుంటేనే కూటమి పక్షాన నిలబడతారు. లేకుంటే పడిపోతారు.

రాజానగరంలో సెటైర్లు

ఆంధ్రప్రదేశ్ స్థానిక సంస్థల ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా కూటమి పార్టీల హవా కనిపించినప్పటికీ, తూర్పుగోదావరి జిల్లాలోని రాజానగరం నియోజకవర్గం మాత్రం భిన్నమైన ఫలితాలను నమోదు చేసింది. ముఖ్యంగా జనసేన ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ కుటుంబానికి ఈ ఎన్నికలు ఊహించని షాక్ ఇచ్చాయి. ఎమ్మెల్యే సతీమణి బత్తుల వెంకటలక్ష్మి సీతానగరం జెడ్పీటీసీ స్థానంలో ఓటమి చెందడం రాజకీయంగా పెద్ద చర్చకు దారితీసింది. వైసీపీ అభ్యర్థి కరుటూరి శ్రీహరి బాబు) ఏకంగా 2,607 ఓట్ల మెజారిటీతో విజయం సాధించడం జనసేన వర్గాలను నిరాశకు గురిచేసింది.రాష్ట్రవ్యాప్తంగా కూటమి అనుకూల ఫలితాలు వస్తున్న సమయంలో రాజానగరంలో మాత్రం వైసీపీ మంచి ఆధిపత్యాన్ని ప్రదర్శించడం ఆసక్తికరంగా మారింది. ఈ ఫలితాలు స్థానిక రాజకీయ సమీకరణాలపై కొత్త చర్చకు తెరలేపాయి. ముఖ్యంగా ఎమ్మెల్యే సొంత కుటుంబానికి చెందిన అభ్యర్థి ఓటమి చెందడంతో ఆయన రాజకీయ బలంపై ప్రత్యర్థులు ప్రశ్నలు సంధిస్తున్నారు. నియోజకవర్గంలో పార్టీ పరిస్థితిని మరోసారి సమీక్షించుకోవాల్సిన అవసరం ఉందని రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.ఈ ఎన్నికల ఫలితాలు ఇప్పుడు సోషల్ మీడియాలో కూడా హాట్ టాపిక్‌గా మారాయి. గతంలో బత్తుల బలరామకృష్ణ చేసిన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ వైసీపీ అభిమానులు విమర్శలు గుప్పిస్తున్నారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని పులివెందులలో ఓడిస్తామంటూ గతంలో ఆయన చేసిన వ్యాఖ్యలకు ఇప్పుడు స్థానిక ఎన్నికల ఫలితాలను జోడించి సెటైర్లు వేస్తున్నారు. సొంత నియోజకవర్గంలోనే కుటుంబ సభ్యురాలిని గెలిపించుకోలేకపోయిన నాయకుడు పులివెందుల గురించి మాట్లాడటం ఏమిటంటూ ప్రశ్నిస్తున్నారు. ఈ విమర్శలు జనసేన శ్రేణులకు ఇబ్బందికరంగా మారాయి.మరోవైపు మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా అనుచరులు మాత్రం ఈ విజయాలను ఘనంగా జరుపుకుంటున్నారు. ఎన్నికల సమయంలో పార్టీ శ్రేణులను సమన్వయం చేయడం, క్షేత్రస్థాయిలో నాయకులను కలుపుకొని వెళ్లడం వల్లే మంచి ఫలితాలు సాధ్యమయ్యాయని వైసీపీ వర్గాలు చెబుతున్నాయి. జక్కంపూడి రాజా నాయకత్వం మరోసారి తన ప్రభావాన్ని నిరూపించుకుందని అభిమానులు ప్రచారం చేస్తున్నారు. ఆయనను ఎదుర్కొన్న తర్వాతే ఇతర రాజకీయ ప్రత్యర్థుల గురించి మాట్లాడాలంటూ జనసేన ఎమ్మెల్యేకు సవాళ్లు విసురుతున్నారు.సీతానగరం, కోరుకొండ ప్రాంతాల్లోనూ వైసీపీ సాధించిన విజయాలను ఆ పార్టీ శ్రేణులు ప్రస్తావిస్తున్నాయి. సీతానగరంలో మొత్తం 21 ఎంపీటీసీ స్థానాలకు 18 స్థానాలను, కోరుకొండలో 23 స్థానాలకు 12 స్థానాలను కైవసం చేసుకున్నట్లు వైసీపీ అభిమానులు పేర్కొంటున్నారు. ఈ ఫలితాలను తమ నాయకత్వానికి, కేడర్ ఐక్యతకు నిదర్శనంగా చూపిస్తున్నారు. రాజానగరంలో వచ్చిన ఫలితాలు కేవలం ఒక స్థానానికి పరిమితం కాకుండా నియోజకవర్గ రాజకీయాల్లో మార్పునకు సంకేతమని వారు విశ్లేషిస్తున్నారు.అయితే, ఈ విజయాల వెనుక స్థానిక సమస్యలు, నాయకుల పనితీరు, పార్టీ కేడర్ మధ్య సమన్వయం వంటి అంశాలు కీలకంగా పనిచేసి ఉండవచ్చని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ తన నియోజకవర్గంలో పార్టీ బలాన్ని పెంచుకోవాల్సిన అవసరం ఉందనే చర్చ మొదలైంది. ముఖ్యంగా జనసేన నాయకత్వం క్షేత్రస్థాయిలో ప్రజలతో మరింత మమేకం కావాలని ఈ ఫలితాలు సూచిస్తున్నాయని విశ్లేషకులు అంటున్నారు.మొత్తానికి రాజానగరం స్థానిక ఎన్నికల ఫలితాలు కూటమి, వైసీపీ మధ్య రాజకీయ పోరును మరోసారి తెరపైకి తీసుకొచ్చాయి. రాష్ట్రవ్యాప్తంగా కూటమికి అనుకూల పవనాలు వీచినప్పటికీ, రాజానగరంలో వైసీపీ సాధించిన విజయాలు ఆ పార్టీకి కొత్త ఉత్సాహాన్ని ఇచ్చాయి. రాబోయే రోజుల్లో ఈ ఫలితాల ప్రభావం నియోజకవర్గ రాజకీయాలపై ఎంతవరకు ఉంటుందనేది ఆసక్తికరంగా మారింది.

న్యూఢిల్లీలో ఆర్టిఫిషియల్ రెయిన్

న్యూఢిల్లీ.దేశ రాజధాని దిల్లీలో పెరుగుతున్న వాయు కాలుష్యాన్ని అరికట్టేందుకు ఐఐటీ కాన్పూర్? కీలక నిర్ణయం తీసుకుంది. దిల్లీలో మరోసారి కృత్రిమ వర్షం (క్లౌడ్ సీడింగ్) సాధ్యాసాధ్యాలను అధ్యయనం చేస్తున్నట్లు వెల్లడించింది. ప్రస్తుత వాతావరణంలో మేఘాలు ఏర్పడటానికి, వర్షం కురవడానికి సరిపడా తేమ ఉందో లేదో అంచనా వేసేందుకు ఈ పరిశీలన జరుగుతోందని ఐఐటీ వర్గాలు తెలిపాయి. అనుకూలమైన తేమ పరిస్థితులను సంస్థ నిర్ధరించుకున్న తర్వాతే ఈ ఆపరేషన్‌పై తుది నిర్ణయం తీసుకుంటారని చెప్పాయి. ఈ ఆపరేషన్ కోసం విమానం సిద్ధంగా ఉందని, అనుమతులు రాగానే ఇది దిల్లీ నుంచే టేకాఫ్ అవుతుందని అధికారులు వెల్లడించారు.దీపావళి వేడుకల అనంతరం దిల్లీలో వాయు కాలుష్యం తీవ్రస్థాయికి చేరుకుంది. ఉష్ణోగ్రతలు పడిపోవడం, దట్టమైన పొగమంచు కమ్మేయడంతో కాలుష్య తీవ్రత మరింత పెరిగింది. రాష్ట్రవ్యాప్తంగా వాటర్ స్ప్రింక్లర్లను ఉపయోగించి, సూక్ష్మ కణాల ప్రభావాన్ని తగ్గించడానికి దిల్లీ ప్రభుత్వం కాలుష్య నియంత్రణ చర్యలు తీసుకుంటోంది. బుధవారం ఉదయం 7 గంటలకు కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి (రికార్డు చేసిన గణాంకాల ప్రకారం దిల్లీలో సగటు ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 299 పూర్? కేటగిరీగా నమోదైంది.సగటు మెరుగ్గా కనిపిస్తున్నప్పటికీ, దిల్లీలోని పలు కీలక ప్రాంతాల్లో గాలి నాణ్యత 'అత్యంత అధ్వాన్నం' కేటగిరీలోనే కొనసాగుతోంది. సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ డేటా ప్రకారం, ఛాన్వాల్‌లో అత్యధికంగా 396 ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ నమోదైంది. ఆ తర్వాతి స్థానాల్లో చాందినీ చౌక్ (379), (375), దిల్లీ (375), నార్త్ క్యాంపస్ (374), (367), బురారీ క్రాసింగ్ (362), పూసా (359), నరేలా (352), జాఫర్‌పూర్ (351), ద్వారక (350), మథుర రోడ్ (348), పంజాబీ బాగ్ (341), (339), అయా నగర్ (337), తల్కటోరా గార్డెన్ (331), వివేక్ విహార్ (326), సిరిఫోర్ట్ (321), వజీర్‌పూర్ (321), జహంగీర్‌పురి (320), బురారీ (315), బదర్‌పూర్ (312), ముండ్కా (305), ఆనంద్ విహార్ (304), బావానా (304) ఆర్.కె. పురం (300) ఉన్నాయి.రాజధానిలోని మరికొన్ని ప్రాంతాల్లో గాలి నాణ్యత 'పేలవమైన' విభాగంలోనే కొనసాగింది. రోహిణిలో 298, అశోక్ విహార్‌లో 298, ద్వారక-సెక్టార్ 8లో 295, జరోడా కలాన్‌లో 289, ఇగ్నో మైదాన్ గర్హిలో 287, ఎఐఎ విమానాశ్రయం (ఢ3) వద్ద 282, అలీపూర్‌లో 279, ఉత్తమ్ నగర్‌లో 259 నమోదయ్యాయి. ఈ విభాగంలో లోధి రోడ్ వద్ద అత్యల్పంగా 203 నమోదైంది.ముందుగా శాస్త్రవేత్తలు కృత్రిమ వర్షానికి అనువైన మేఘాలను గుర్తిస్తారు. అందులో సరిపడా తేమ ఉంటుంది. కానీ, వర్షాలు కురిసేందుకు అనువైన పరిస్థితులు ఉండవు. అలాంటి సందర్భంలోనే సిల్వర్ అయోడైడ్, పొటాషియం అయోడైడ్ లాంటి రసాయన ఉత్ప్రేరకాలను మేఘాలపై చల్లి క్లౌడ్ సీడింగ్ ప్రక్రియను చేపడతారు. ఇవి మేఘాల్లోని తేమను కరిగించి, వర్షపు బిందువుల రూపంలో కింద పడేందుకు సహకరిస్తాయి. ఇందుకు కొన్ని సార్లు పొడి మంచును కూడా వినియోగిస్తారు. దీనివల్ల మేఘాలు చల్లబడి వర్షం కురిసేందుకు వీలుంటుంది.

డిసెంబర్ నుంచి డేంజర్ బెల్స్...

హైదరాబాద్, అప్పట్లో 2002 సంవత్సరం.. ఇప్పటికీ ఆ కరువు కరాళనృత్యం అందరి మదిలో ఉంది. తెలుగునాట తీవ్రమైన కరువొచ్చింది.. నీళ్ల కోసం బిందెలు సైకిళ్లకు కట్టుకొని పొలాల వద్దకు వెళ్లి మిగిలిన కాసిన్ని నీటిని తెచ్చుకొని జనాలు తమ అవసరాలు తీర్చుకున్న పరిస్థితి. అప్పుడు తెలుగు రాష్ట్రాల్లో ఎక్కడ చూసినా బిందెలు మోస్తూ వెళుతున్న దృశ్యాలే.... రైతులు అయితే పిట్టల్లా రాలారు. కరెంట్ లేక, తాగునీటి సౌకర్యం లేక జనాలు హరిగోస పడ్డారు. అంతటి తీవ్రమైన కరువు ఇప్పుడు ఎల్ నినోతో మరోసారి రాబోతోంది. ఈసారి హైదరాబాద్ మహానగరానికి అది పొంచి ఉంది. డిసెంబర్ నుంచే ఆ డేంజర్ బెల్స్ మోగనున్నాయి. హైదరాబాద్ ప్రజల గొంతులో ఇప్పుడు పచ్చి వెలక్కాయ పడింది. వేసవి దాహార్తి గురించి మనం ప్రతీ ఏడాదీ వింటూనే ఉంటాం.. కానీ ఈసారి వేసవి రావాల్సిన అవసరం కూడా లేదేమో అనిపిస్తోంది. చలికాలం ముగిసేలోపే అంటే సరిగ్గా డిసెంబర్ నెల నుంచే హైదరాబాద్‌కు 'కన్నీటి' కష్టాలు మొదలు కానున్నాయనే వార్త తెలంగాణ ప్రజలను.. ముఖ్యంగా నగరవాసులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. ఒకప్పుడు నిండుగా ప్రవహించే చెరువులు.. కుంటలతో కళకళలాడిన హైదరాబాద్ తాగునీటి వనరులు ఇప్పుడు బొట్టు నీటికి కూడా అల్లాడే పరిస్థితి దాపురిస్తోంది. హైదరాబాద్‌కు ప్రధానంగా తాగునీటిని అందించే సింగూరు.. మంజీరా జలాశయాల్లో నీటి నిల్వలు మునుపెన్నడూ లేనంతగా క్షీణించి పోతున్నాయి. డిసెంబర్ నాటికి ఈ రిజర్వాయర్లలో నీటి మట్టం కేవలం 10 శాతానికి పడిపోయే ప్రమాదం ఉందన్న జలమండలి అంచనాలు గుండెల్లో రైళ్లు పరుగెత్తిస్తున్నాయి. ఈ నీటి సంక్షోభం ప్రభావం ప్రధానంగా పశ్చిమ హైదరాబాద్‌లోని ఐటీ సిటీలో భాగమైన హైటెక్ సిటీ, గచ్చిబౌలి, కొండాపూర్, నార్సింగి, కోకాపేట వంటి ఐటీ హబ్‌లపై దారుణంగా పడనుంది. శేరిలింగంపల్లిలో ఏకంగా 80 శాతం.. జూబ్లీహిల్స్‌లో 50 శాతం వరకు నీటి సరఫరా నిలిచిపోయే అవకాశాలు కనిపిస్తున్నాయి. రోజుకు సుమారు 10 కోట్ల గ్యాలన్ల నీటి లోటు ఏర్పడితే.. ఉదయాన్నే లేచి కుళాయి తిప్పితే చుక్క నీరు రాకపోతే.. పిల్లలను స్కూళ్లకు.. ఉద్యోగాలకు పంపే కుటుంబాల పరిస్థితి ఎంత నరకప్రాయంగా మారుతుందో ఊహించుకోవడానికే భయమేస్తోంది. రూ.కోట్లు వెచ్చించి కొనుక్కున్న ప్లాట్లు.. 40 అంతస్తుల విలాసవంతమైన ఫ్లాట్లు ఉన్నా.. గొంతు తడుపుకోవడానికి గుక్కెడు నీళ్లు లేకపోతే ఆ అభివృద్ధికి అర్థమేముంది? వందల అడుగులు తవ్వినా భూగర్భ జలాలు ఊరని పరిస్థితి నెలకొంటుంది.. రోజువారీ అవసరాల కోసం ట్యాంకర్ల వెంట బకెట్లతో పరుగులు తీయాల్సిన దుస్థితి వస్తే సామాన్య.. మధ్యతరగతి కుటుంబాల బతుకులు మరింత భారమవుతాయి. కనీస అవసరమైన మంచి నీరు కూడా ఖరీదైన వ్యాపారంగా మారిపోకముందే.. ప్రభుత్వం, జలమండలి అధికారులు తక్షణమే స్పందించాలి. ప్రత్యామ్నాయ గోదావరి జలాల తరలింపు వేగవంతం చేసి.. లీకేజీలను అరికట్టి నగర దాహార్తిని తీర్చకపోతే.. నగరంలో వికాసం కాదు.. వినాశనమే మిగులుతుంది. ఎందుకంటే ఎన్ని ఫ్లైఓవర్లు కట్టినా.. ఎన్ని ఆకాశహర్మ్యాలు నిర్మించినా చివరకు మనిషికి కావాల్సింది గుక్కెడు మంచినీళ్లే..

జేన్సన్ హువాంగ్‌పై వేటుకు ఎన్వీడియా బోర్డు సిద్ధం

న్యూఢిల్లీ: అమెరికా చిప్ తయారీ కంపెనీ ఎన్వీడియా సీఈవో జేన్సన్ హువాంగ్‌పై చర్యలు తీసుకునేందుకు ఆ కంపెనీ బోర్డు సిద్ధమైనట్లు ఓ నివేదిక ద్వారా వెల్లడైంది. చైనీస్ గూఢాచారితో పాటు మరో మహిళతోను సీఈవో జేన్సన్ వివాహేతర సంబంధం పెట్టుకున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తిన విషయం తెలిసిందే. త్వరలోనే కంపెనీ బోర్డు సభ్యులు సమావేశం కానున్నారని ఆ నివేదికలో వెల్లడైంది. ఒకవేళ హువాంగ్‌ను తప్పిస్తే, అప్పుడు సుమారు 4 ట్రిలియన్ల డాలర్ల చిప్ తయారీ కంపెనీ భవితవ్యం ఆగమ్యగోచరంగా మారనున్నది. జేన్సన్ అఫైర్ వార్తలు బయటకు పొక్కడంతో ఆ కంపెనీ షేర్లు అమాంతం 8 శాతం పడిపోయాయి. ఈ వారంలోనే ఆ కంపెనీ సుమారు 600 బిలియన్ల మార్కెట్ విలువను కోల్పోయింది. హువాంగ్‌ను తక్షణమే తొలగించలేని పరిస్థితిలో ఆ కంపెనీ ఉన్నది. ఎందుకంటే ఆయనకు వారసుడిగా ఎవర్ని ప్రకటించాలన్న దానిపై ఇంకా క్లారిటీ లేదు. ఒకవేళ కంపెనీ విధానాలను కానీ, చట్టాలను కానీ హువాంగ్ ఉల్లంఘించినట్లు రుజువైతే, దానికి తగిన ఆధారాలు ఉంటే, ఆయనపై చర్యలు తీసుకుంటామని టెక్నాలజీ రీసర్చ్ హెడ్ గిల్ లూరియా

సాయి రెడ్డి పీఆర్‌పీ..గమ్మత్తులు

విజయవాడ, ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో మాజీ ఎంపీ వి. విజయసాయిరెడ్డి పరివర్తన రాజనీతి పార్టీ(పీఆర్‌పీ) పేరుతో కొత్త రాజకీయ పార్టీని ప్రారంభించారు. విజయవాడలోని ఏ కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన పార్టీ పేరు, జెండా మరియు భవిష్యత్తు కార్యాచరణను ప్రకటించారు. విజయసాయిరెడ్డి కొత్త పార్టీకి సంబంధించిన ప్రసంగం ఎలా ఉన్నా.. ముఖ్య విశేషాలు మాత్రం చాలా గమ్మత్తుగా ఉన్నాయని అంటున్నారు పరిశీలకులు. పేరు నినాదం. పార్టీ పూర్తి పేరు పరివర్తన రాజనీతి పార్టీ కాగా, "దేశం కోసం, ధర్మం కోసం" అనే నినాదంతో దీనిని ఏర్పాటు చేశారు. గతంలో చిరంజీవి స్థాపించిన ప్రజారాజ్యం పార్టీకి ఉన్న 'పీఆర్‌పీ' సంక్షిప్త నామాన్నే తన కొత్త పార్టీకి ఎంచుకోవడం విశేషం. అంతేకాదు.. నాడు చిరు.. కూడా ఇలానే సామాజిక న్యాయం పేరుతోనే రాజకీయ పార్టీని ఏర్పాటు చేయడం గమనార్హం. జెండా ఆకృతి. పార్టీ జెండాను తెలుపు, కాషాయ రంగుల కలయికతో రూపొందించారు. జెండా మధ్యలో బంగారు వర్ణపు ధర్మచక్రం గుర్తును ఉంచారు. ఇది పూర్తిగా కేంద్రంలోని బీజేపీ అనుసరించే కాషాయ జెండాను పోలి ఉందన్న మిమ్స్ పడుతున్నాయి. సాయిరెడ్డి కూడా టీడీపీ, వైసీపీలపైనే విమర్శలు గుప్పించారు తప్ప.. ఎక్కడా జాతీయ పార్టీలను కార్నర్ చేయకపోవడం గమనార్హం. 2029 ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలోని మొత్తం 175 స్థానాల్లోనూ తమ పార్టీ ఒంటరిగా పోటీ చేస్తుందని సాయిరెడ్డి స్పష్టం చేశారు. ఏ ఇతర పార్టీకి 'బీ టీమ్'గా ఉండబోమని తేల్చిచెప్పారు. అయితే.. కొత్తగా పుట్టిన పార్టీకి రెండేళ్లలోనే అంత శక్తిసామర్థ్యాలు ఉన్నాయా? అనేది కీలకం. రాష్ట్రంలో రెండు కుటుంబాల రాజకీయ ఆధిపత్యానికి చరమగీతం పాడటమే తమ ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. కానీ, సాయిరెడ్డి కుటుంబం నుంచి పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో సభ్యులు పాల్గొనడం గమనార్హం. యువతకు 66% ప్రాధాన్యత. సామాజిక న్యాయమే లక్ష్యంగా కుల, మత భేదాలకు అతీతంగా యువతకు రాజకీయాల్లో 66 శాతం అవకాశాలు, టికెట్లు కేటాయిస్తామని ప్రకటించారు. అంతేకాదు.. మెంటార్‌గా మాత్రమే బాధ్యతలు తీసుకుంటానని, తనకు ముఖ్యమంత్రి పదవిపై ఎలాంటి ఆశ లేదని విజయసాయిరెడ్డి స్పష్టం చేశారు. పార్టీకి తాను కేవలం ఒక కన్వీనర్ లేదా మెంటార్‌గా మాత్రమే వ్యవహరిస్తూ, సమర్థులైన యువతను నాయకులుగా తీర్చిదిద్దుతానని చెప్పారు. రాష్ట్రంలోని దేవాలయాల పాలక మండళ్లు రాజకీయ నిరుద్యోగులకు ఆవాస కేంద్రాలుగా మారాయని ఆయన విమర్శించారు. దేవుడిపై నిజమైన భక్తి, విశ్వాసం ఉన్నవారికే ఆలయ కమిటీల్లో స్థానం కల్పించాలని, మతపరమైన అంశాలను రాజకీయ ప్రయోజనాలకు వాడుకోకూడదని అభిప్రాయపడ్డారు. తద్వారా ఆయన బీజేపీ అజెండాను అనుసరిస్తారా? అని నెటిజన్లు కామెంట్లు చేయడం గమనార్హం. వైసీపీ కార్యకర్తలకు ఆహ్వానం. ప్రజలకు సేవ చేయాలనే నిజమైన ఆసక్తి ఉన్న వైసీపీ కార్యకర్తలు ఆ పార్టీని వీడి, పరివర్తన రాజనీతి పార్టీలో చేరాలని ఆయన పిలుపునిచ్చారు. అంతేకాదు.. వైసీపీలో ఉండి ఎలాంటి గుర్తింపు లేకుండా పోయిన వారికి తాను గుర్తింపు ఇస్తానని కూడా ప్రకటించడం గమనార్హం. తద్వారా.. ఆయన వైసీపీకి గేలం వేసినట్టే కనిపిస్తోంది.

వెబ్‌ల్యాండ్ రికార్డుల్లో మాయం

ఒంగోలు,వెబ్‌ల్యాండ్ రికార్డుల్లో రూ.కోట్ల విలువైన భూములను అనధికారికంగా ఇతరుల పేరిట మార్చేస్తున్న ఒక ముఠా గుట్టును సీఐడీ విభాగం విజయవంతంగా రట్టు చేసింది. నేషనల్ ఇన్‌ఫర్మేషన్ సెంటర్‌కి చెందిన ఓ సీనియర్ అధికారి లాగిన్ క్రెడెన్షియల్స్‌ను అక్రమంగా వాడుతూ డేటాబేస్‌ను తారుమారు చేస్తున్న నలుగురు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. ప్రాథమిక దర్యాప్తులో ఈ ముఠా సుమారు రూ.50 లక్షలు వసూలు చేసి 70 ఎకరాలకు పైగా భూమి రికార్డులను మార్చినట్లు తేలింది.ప్రకాశం జిల్లా దొనకొండ మండలం ఇండ్లచెరువు, పడమరలక్ష్మీపురం గ్రామాల పరిధిలోని 6.65 ఎకరాల భూమికి సంబంధించి వెబ్‌ల్యాండ్ రికార్డుల్లోఅనధికారిక మార్పులు జరిగినట్లు సీసీఎల్ఏ అధికారులు గుర్తించారు. ఈ అక్రమాలపై సీసీఎల్ఏ ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన సీఐడీ ఈ స్కామును బయటపెట్టింది.పడమరలక్ష్మీపురం గ్రామానికి చెందిన వడ్లమూడి ఏడుకొండలు అనే వ్యక్తి తన కుటుంబ భూములను తండ్రి వడ్లమూడి వెంకటేశ్వర్లు పేరిట మార్చేందుకు ఈ అక్రమ మార్గాన్ని ఎంచుకున్నాడు. ఏడుకొండలు మొదట తన బంధువు గుండపనేని వెంకటేశ్వర్లును సంప్రదించగా.. ఆయన ద్వారా పురపాలక శాఖ కమిషనరేట్‌లో డేటా ఎంట్రీ ఆపరేటర్‌గా పనిచేస్తున్న వేముల వెంకటరావు పరిచయమయ్యాడు. వెంకట్ ద్వారా అన్న క్యాంటీన్ ప్రాజెక్ట్ టెక్నికల్ అసిస్టెంట్ షేక్ బాషా, ఆయన ద్వారా విజయవాడ ఎన్ఐసీలో జూనియర్ డెవలపర్‌గా పనిచేస్తూ వెబ్‌ల్యాండ్ యాక్సెస్ ఉన్న రంగయ్యగారి సాయికుమార్ ఈ కుట్రలో భాగస్వాములయ్యారు. ఏడుకొండలు చెప్పిన భూముల వివరాలను వెంకట్, బాషాల ద్వారా సాయికుమార్‌కు చేరవేసి రికార్డుల్లో మార్పులు చేయించేవారు.ఎన్ఐసీ సీనియర్ అధికారి జీవీఎస్ ఆర్ శర్మకు తెలియకుండా ఆయన లాగిన్ వివరాలను వాడిన సాయికుమార్.. తహసీల్దార్ ఆఫీసు ఆమోదం, మ్యుటేషన్ ప్రొసీడింగ్స్ వంటి ఎలాంటి రెవెన్యూ ప్రక్రియలు లేకుండానే ఆన్‌లైన్ రికార్డుల్లో కొత్త పట్టాదారుల పేర్లు ప్రత్యక్షమయ్యేలా చేశాడు. ఈ అక్రమాలకు గాను సాయికుమార్‌కు బాషా భార్య అమీనా ఖాతా నుంచి ఆగస్టులో రూ.50 వేలు, సెప్టెంబరులో రూ.25 వేలు జమ అయినట్లు సీఐడీ ఆధారాలు సేకరించింది.ఈ ట్యాంపరింగ్ కేవలం ఒక కుటుంబానికే పరిమితం కాకుండా మొత్తం 30 రికార్డుల్లోని 70 ఎకరాల భూములకు పాకింది. వీటి మార్కెట్ విలువ రూ.కోట్లలో ఉంటుంది. ఈ కేసుకు సంబంధించి ప్రధాన సూత్రధారులు వడ్లమూడి ఏడుకొండలు, రంగయ్యగారి సాయికుమార్, వేముల వెంకటరావు, షేక్ బాషాలను సీఐడీ అరెస్టు చేసింది. ఈ స్కాము ద్వారా లబ్ధి పొందిన ఇతరులను గుర్తించేందుకు దర్యాప్తు ముమ్మరం చేశారు.

1ది మున్సి పాలిటీలకు ఎన్నికలు 28వ తేదీన

విజయవాడ,స్టేట్ ఎలక్షన్ ఆఫీస్ మీడియా సమావేశం లో ఎస్ఈసీ అనిల్ చంద్ర పునేత మాట్లాడారు. మొదటి దశలో 100 అర్బన్ లోకల్ బాడీస్ ఎన్నికలు నిర్వహించాం. పెండింగ్లో ఉన్న 23 అర్బన్ లోకల్ బాడీస్ ఎన్నికలు జరుగుతాయి. శ్రీకాకుళం,కాకినాడ, రాజమండ్రి,మంగళగిరి తాడేపల్లి,కార్పొరేషన్లతో పాటు 19 మున్సి పాలిటీలకు ఎన్నికలు జరగనున్నాయి. అర్బన్ లోకల్ బాడీస్ పరిధిలో ఎన్నికలకు 14వ తేదీ నుంచి 16వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ, 17వ తేదీన నామినేషన్ల స్క్రూటినీ. 19 వ తేదీన నామినేషన్ల విత్ డ్రా. 26వ తేదీన పోలింగ్. 30 వ తేదీన కౌంటింగ్ వుంటుందని అన్నారు.ఏపీలో గ్రామ పంచాయతీలకు మూడు దశల్లో ఎన్నికలు జరుగుతాయి. పంచాయతీ ఎన్నికలకు రేపు మొదట దశ నోటిఫికేషన్ ఇస్తాం . మొదట దశలో పంచాయతీ ఎన్నికలకు 26వ తేదీన పోలింగ్ అదే రోజున ఫలితాలు. రెండో దశ పంచాయతీ ఎన్నికలకు 29 వ తేదీన పోలింగ్ అదే రోజు ఫలితాలు. మూడో దశ పంచాయతీ ఎన్నికలకు డిసెంబర్ 2వ తేదీన పోలింగ్ అదే రోజు ఫలితాలు ప్రకటిస్తామని అన్నారు.సుప్రీం కోర్టు ఆదేశాలతో నామినేషన్ల నుంచి కౌంటింగ్ వరకు సీసీ కెమెరాల పర్యవేక్షణ ఏర్పాటు చేస్తున్నాం. అర్బన్ లోకల్ బాడీస్ పరిధిలో ఈరోజు నుంచే ఎన్నికల కోడ్ అమలులోకి వస్తుంది.అభ్యర్థులు నామినేషన్లు స్వేచ్ఛగా దాఖలు చేసే బాధ్యత పూర్తిగా జిల్లా యంత్రాంగానిదే. ఎన్నికలకు నాలుగు నెలల ముందు నుంచి అన్ని ఏర్పాట్లు చేశాం. పోలింగ్ కేంద్రాల నుంచి కౌంటింగ్ సెంటర్ల వరకు, భద్రత కల్పించడానికి అన్ని ఏర్పాట్లు చేశాం. శాంతి భద్రతలకు విఘాతం కలిగే చోట ఫ్రీ అండ్ ఫెయిర్ ఎన్నికలు జరిగేలా చూస్తాం.

ఏపీలో రాకెట్ టెక్నాలజీ

హసీనా ప్రకటనతో హైటెన్షన్.. బంగ్లాదేశ్‌లో అలజడి



ఢాకా: ఒకప్పుడు ప్రజా తిరుగుబాటుతో అధికారం కోల్పోయిన షేక్ హసీనా.. ఇప్పుడు మళ్లీ స్వదేశానికి వస్తానంటున్నారు. ఆమె రాకకు డిసెంబర్ గడువు దగ్గరపడుతుండగా బంగ్లాదేశ్‌లో ఒక్కసారిగా పరిస్థితులు వేడెక్కాయి. వీధుల్లో బాంబు పేలుళ్లు.. బస్సులు, వాహనాలకు నిప్పు.. పోలీసులతో ఆందోళనకారుల ఘర్షణలు.. వరుస ఘటనలతో దేశంలో ఉద్రిక్తతలు పెరుగుతున్నాయి. ఈ హింస వెనుక హసీనా పార్టీ అవామీ లీగ్ కార్యకర్తల హస్తం ఉందని ప్రభుత్వం ఆరోపిస్తోంది. మరోవైపు వేతనాల పెంపు కోసం కార్మికుల నిరసనలు కూడా కొనసాగుతున్నాయి. అసలు బంగ్లాదేశ్‌లో ఏం జరుగుతోంది? హసీనా రీఎంట్రీ ప్రకటనతో ఈ పరిణామాలకు సంబంధం ఉందా? అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. హసీనా రాక నేపథ్యంలో ప్రస్తుత ఆందోళనలు పరిస్థితిని మరింత సంక్లిష్టంగా మారుస్తున్నాయి. బంగ్లాదేశ్‌లో అక్టోబర్ చివరి నుంచి హింసాత్మక ఘటనలు పెరుగుతున్నాయి. రాజధాని ఢాకాతో పాటు గాజీపూర్, గోపాల్‌గంజ్, షరియత్‌పూర్ తదితర ప్రాంతాల్లో బాంబు పేలుళ్లు, వాహనాల దహనాలు చోటుచేసుకున్నాయి. నవంబర్ 9, 10 తేదీల్లో దేశవ్యాప్తంగా కనీసం 22 అగ్నిప్రమాదాలు, బాంబు పేలుళ్ల ఘటనలు నమోదైనట్లు స్థానిక మీడియా వెల్లడించింది. నవంబర్ 11న ఢాకాలో రెండు బస్సులు, ఒక ట్రక్కుకు నిప్పు పెట్టారు. పబ్నాలోని గ్రామీణ బ్యాంకు శాఖను కూడా దగ్ధం చేశారు. తాజాగా నవంబర్ 12న నేషనల్ సిటిజన్ పార్టీ ఎంపీ నుస్రత్ తబస్సుమ్ ఇంటికి నిప్పు పెట్టారు. అవామీ లీగ్ కార్యకర్తలే ఈ దాడికి పాల్పడినట్లు ఆరోపణలు వచ్చాయి. అవామీ లీగ్ బంద్ పిలుపుతో ఉద్రిక్తతలు..: కాగా, బంగ్లాదేశ్‌లో నిషేధిత అవామీ లీగ్ విద్యార్థి విభాగమైన బంగ్లాదేశ్ ఛాత్ర లీగ్ నవంబర్ 10న దేశవ్యాప్త దిగ్బంధానికి పిలుపునిచ్చింది. దీంతో పలు ప్రాంతాల్లో రహదారులపై ఆందోళనలు జరిగాయి. షరియత్‌పూర్‌లో ఢాకా–భంగా ఎక్స్‌ప్రెస్‌వేను నిరసనకారులు దిగ్బంధించారు. వాహనాలపై దాడులు చేయడంతో ట్రాఫిక్ నిలిచిపోయింది. గోపాల్‌గంజ్‌లోనూ పోలీసులతో ఘర్షణలు జరిగాయి. కొన్ని ప్రాంతాల్లో పోలీసు వాహనాలను ధ్వంసం చేసి నిప్పు పెట్టారు. పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు బోర్డర్ గార్డ్ బంగ్లాదేశ్ బలగాలను రంగంలోకి దించారు.కార్మికుల ఆందోళనలు..: మరోవైపు వస్త్ర పరిశ్రమ కార్మికుల నిరసనలు కూడా హింసకు దారితీస్తున్నాయి. ప్రస్తుతం నెలకు 12,500 టాకాలుగా ఉన్న కనీస వేతనాన్ని 30 వేల టాకాలకు పెంచాలని కార్మికులు డిమాండ్ చేస్తున్నారు. ఢాకా, గాజీపూర్, సావర్ ప్రాంతాల్లో ఈ ఆందోళనలు తీవ్రరూపం దాల్చాయి. కొన్ని చోట్ల పోలీసులతో ఘర్షణలు జరగగా, వాహనాలు, ఫ్యాక్టరీలు, గోదాములపై దాడులు జరిగాయి. వందలాది వస్త్ర పరిశ్రమలు తాత్కాలికంగా మూతపడ్డాయి. హింస వెనుక హసీనా పార్టీ ఉందా?: దేశంలో జరుగుతున్న హింసాత్మక ఘటనల వెనుక నిషేధిత అవామీ లీగ్ కార్యకర్తలు ఉన్నారని బంగ్లాదేశ్ పోలీసులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వాన్ని అస్థిరపరిచి ప్రజల్లో భయాందోళనలు సృష్టించడమే లక్ష్యమని పేర్కొంటున్నారు. నవంబర్ 1 నుంచి 7 వరకు బాంబు పేలుళ్ల కేసుల్లో కనీసం 21 మందిని అరెస్టు చేసినట్లు స్థానిక మీడియా తెలిపింది. అదే సమయంలో అవామీ లీగ్‌తో సంబంధాలున్నట్లు అనుమానిస్తున్న 898 మందిని వేర్వేరు పోలీసు తనిఖీల్లో అదుపులోకి తీసుకున్నట్లు వెల్లడించింది. అయితే కార్మికుల వేతనాల పెంపు డిమాండ్లు కూడా నిరసనలకు ప్రధాన కారణంగా ఉన్నాయి. ఈ ఆందోళనలను కేవలం రాజకీయ కోణంలోనే చూడలేమని పరిస్థితులు సూచిస్తున్నాయి. డిసెంబర్‌లో హసీనా రీఎంట్రీ?: 2024 ఆగస్టులో భారీ ప్రజా నిరసనల నేపథ్యంలో ప్రధాని పదవికి రాజీనామా చేసిన షేక్ హసీనా భారత్‌కు వచ్చారు. అప్పటి నుంచి ఆమె ఇక్కడే ఉంటున్నారు. ఈ ఏడాది ఆగస్టులో ఢిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశంలో డిసెంబర్‌లోగా బంగ్లాదేశ్‌కు తిరిగి వస్తానని ప్రకటించారు. అయితే ఆమెకు అక్కడి అంతర్జాతీయ నేరాల ట్రిబ్యునల్ 2025 నవంబర్‌లో గైర్హాజరీలో మరణశిక్ష విధించింది. ఈ తీర్పును హసీనా రాజకీయ ప్రేరేపితమైనదిగా కొట్టిపారేశారు. మరోవైపు ఆమె నేతృత్వంలోని అవామీ లీగ్‌పై నిషేధం కొనసాగుతోంది. ఇలాంటి తరుణంలో హసీనా స్వదేశానికి తిరిగొస్తే ఆమె మద్దతుదారులు, వ్యతిరేక వర్గాల మధ్య ఎలాంటి పరిణామాలు చోటుచేసుకుంటాయన్నది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. రాజకీయ విభేదాలు, కార్మికుల సమస్యలు రెండూ కలిసి బంగ్లాదేశ్‌లో పరిస్థితులను ప్రభావితం చేస్తున్నాయి.

చిన్నమ్మ సమర్థన.. అంతా బాగున్నట్టేనా..!



అమరావతి,రాష్ట్రంలో కూటమిలో భాగస్వామ్య పక్షంగా ఉన్న బీజేపీ స్థానిక, పరిషత్ ఎన్నికల్లో చూపిన –పోరాట పటిమ– విషయంపై రాజమండ్రి ఎంపీ, ఏపీ బీజేపీ మాజీ అధ్యక్షు రాలు దగ్గుబాటి పురందేశ్వరి ఉరఫ్ చిన్నమ్మ.. సమర్థించు కున్నారు. అంతా బాగుందని.. గతం కంటే కూడా.. పార్టీ పుంజుకుందని అన్నారు. క్షేత్రస్థాయిలో పార్టీకి మంచి మార్కులు వచ్చాయని కితాబిచ్చుకున్నారు. రాజమండ్రి నియోజకవర్గం పరిధిలో విజయం దక్కించుకున్న కొందరు నాయకులకు ఘన సన్మానం చేసుకున్నారు.కట్ చేస్తే.. పురందేశ్వరి చెప్పినట్టుగా బీజేపీ పరిస్థితి అంతా బాగున్నట్టేనా? అనేది ప్రశ్న. ఎందుకంటే.. బీజేపీ ఎమ్మెల్యేలు సారథ్యం వహిస్తున్న నియోజకవర్గాల్లో కూడా.. కమలం పార్టీతరఫున పోటీ చేసిన నాయకులు.. పరాజయం పాలయ్యారు. ముఖ్యంగా బీజేపీ సీనియర్ నేత, కేంద్రం స్థాయిలో మంచి పలుకుబడి ఉన్న మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రాతినిధ్యం వహిస్తున్న ధర్మవరం నుంచి ఆధ్యాత్మికంగా ప్రాధాన్యం ఉన్న తిరుపతిలో తరచుగా గళం వినిపించే నాయకులు కూడా.. ఈ ఎన్నికల్లో విఫలమయ్యారు.ఈ పరిణామాలు.. క్షేత్రస్థాయిలో కమల నాథులను డీలా పడేశాయనడంలో సందేహం లేదు. అయినా.. కూడా గతంలో బీజేపీ పెద్దలు చెప్పినట్టుగానే క్షేత్రస్థాయి పరిస్థితులు.. పరిణామాలను అంచనా వేయకుండా.. పురందే శ్వరి సర్టిఫికెట్ ఇవ్వడం అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది. నిజానికి స్థానిక, పరిషత్ ఎన్నికల్లో బలమైన నాయకులు ఉత్తరాంధ్రలోనే పరాజయం పాలయ్యారు. జిల్లాలకు బీజేపీ అధ్యక్షులుగా పనిచేసిన వారు కూడా ఈ ఎన్నికల్లో తిరుగు టపా కట్టారు. మరి ఈ పరిస్థితులకు కారణాలు వెతికే పనిచేయకుండానే చిన్నమ్మ సర్టిఫికెట్ ఇవ్వడంపై సర్వత్రా విస్మయం వ్యక్తమైంది.

తప్పులు ఎక్కడ..?

ఎన్నికల రాజకీయాలలో గెలుపు ఓటములు కామనే. కానీ, పార్టీ పుంజుకోవాలని అనుకున్నప్పుడు.. అసలు తప్పులు ఎక్కడ జరిగాయన్నది తెలుసుకోవాల్సిన బాధ్యత పార్టీనేతలపై ఉంటుంది. పైగా సుదీర్ఘరాజకీయ అనుభవం ఉన్న చిన్నమ్మవంటి వారు ఈ విషయంపై దృష్టి పెట్టాలి. కానీ, అలా చేయలేదు. పైగా అంతా బాగుందని సర్టిఫికెట్ ఇచ్చేసుకున్నారు. మరోవైపు.. ఓడిన నాయకులు.. తల పట్టుకుంటున్నారు. దీనికి కారణాలేంటనేది అన్వేషించా లని వారు డిమాండ్ చేస్తున్నారు. క్షేత్రస్థాయిలో సమన్వయ లోపం.. పార్టీలో విచ్చలవిడి స్వతంత్రం.. అభ్యర్థుల ఎంపిక, వారికి సహకారం వంటి విషయంలో జరిగిన తీవ్రమైన లోటుపాట్లను సరిచేసుకోకపోతే.. కష్టమనే వాదన ఉంది. మరి ఈ విషయాన్ని చిన్నమ్మ లైట్ తీసుకున్నారా? అనేది ముఖ్యం.

శ్రీకాళహస్తి ఆలయ పోటులో స్వల్ప అగ్నిప్రమాదం

శ్రీకాళహస్తి,శ్రీకాళహస్తి శ్రీ జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామివారి దేవస్థానంలో ప్రసాదాలు తయారుచేసే పోటులో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణం గా స్వల్ప అగ్నిప్రమాదం సంభవించింది. పోటులో నూనెకు సంబంధించిన పదార్థాలు అధికంగా ఉండటంతో మంటలు వేగంగా వ్యాపించాయి. వెంటనే స్పందించిన అగ్నిమాపక సిబ్బంది, దేవస్థానం అధికారులు సమన్వయంతో

యూఏఈ తీరంలో చమురు ట్యాంకర్‌పై దాడి.. 19 మంది భారతీయ నావికులు సురక్షితం



న్యూఢిల్లీ: యూనైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) సముద్ర తీరంలో ఒక చమురు ట్యాంకర్‌పై క్షిపణి దాడి జరిగింది. అయితే అందులో ఉన్న 19 మంది భారతీయ నావికులతో సహా మొత్తం 22 మంది సిబ్బందినియూఏఈ కోస్ట్ గార్డ్ సురక్షితంగా రక్షించింది. కేంద్ర ఓడరేవులు, నౌకాయానం, జలమార్గాల శాఖ మంత్రిత్వ శాఖ ఈ విషయాన్ని తెలిపింది. బుధవారం యూఏఈలోని మినా సాకర్ సమీపంలో లైబీరియా జెండాతో ప్రయాణిస్తున్న ముడి చమురు ట్యాంకర్‌పై క్షిపణి దాడి జరిగినట్లు ఆ శాఖల కేంద్ర మంత్రి సర్బానంద సోనోవాల్ తెలిపారు. కొట్టుకుపోతున్న 'ఎంటీ డొమినికా ప్రాస్పెరిటీ' అనే ఆయిల్ ట్యాంకర్‌లోని 19 మంది భారతీయులతో సహా 22 మంది సిబ్బందిని యూఏఈ కోస్ట్ గార్డ్ సిబ్బంది రక్షించినట్లు చెప్పారు. వారందరినీ సురక్షిత ప్రాంతానికి తరలించినట్లు వివరించారు.కాగా, నవంబర్ 11న హార్ముజ్ జలసంధి గుండా ప్రయాణించిన సౌదీ అరేబియా జెండా కలిగిన చమురు ట్యాంకర్ కూడా దాడి ముప్పును ఎదుర్కొన్నదని కేంద్ర మంత్రి సర్బానంద సోనోవాల్ తెలిపారు. అయితే అందులోని ముగ్గురు భారతీయ నావికులతో సహా సిబ్బంది అంతా సురక్షితంగా ఉన్నట్లు వివరించారు.మరోవైపు భారత నావికుల భద్రత, అవసరమైన సహాయాన్ని అందించడానికి కేంద్ర ప్రభుత్వం షిప్ మేనేజ్‌మెంట్ కంపెనీతో సమన్వయం చేసుకుంటోందని కేంద్ర మంత్రి సర్బానంద సోనోవాల్ తెలిపారు. అక్కడి పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు వెల్లడించారు.

సీపీ సజ్జనార్ బదిలీ... అకున్ సబర్వాల్‌కు పవర్‌ఫుల్ పోస్టింగ్



హైదరాబాద్,తెలంగాణ పోలీసు శాఖలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ అనూహ్యమైన రీతిలో భారీ ప్రక్షాళనకు తెరలేపింది. ఒకేసారి 21 మంది ఐపీఎస్ అధికారులను బదిలీ చేస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు జారీ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ బదిలీల్లో అత్యంత ప్రధానంగా చెప్పుకోవాల్సిన అంశం హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వి.సి. సజ్జనార్‌కు ఎదురైన భారీ షాక్. అత్యంత కీలకమైన ఫోకల్ పోస్టు లో కొనసాగుతున్న 1996 బ్యాచ్ అధికారి సజ్జనార్‌ను ఆ బాధ్యతల నుంచి తప్పించి, ప్రాధాన్యత తక్కువగా ఉండే తెలంగాణ ఫైర్, డిజాస్టర్ రెస్పాన్స్, ఎమర్జెన్సీ అండ్ సివిల్ డిఫెన్స్ డైరెక్టర్ జనర గా బదిలీ చేశారు. అదనంగా స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ బాధ్యతలు అప్పగించినప్పటికీ, సజ్జనార్ వంటి కీలక అధికారిని లూప్ లైన్ తరహా విభాగానికి పంపడం వెనుక ప్రభుత్వ అంతర్గత వ్యూహాలు బలంగా పనిచేశాయన్న విశ్లేషణలు వినిపిస్తున్నాయి.మరోవైపు, పోస్టింగ్ కోసం ఎదురుచూస్తున్న 2001 బ్యాచ్ అధికారి అకున్ సబర్వాల్‌కు ప్రభుత్వం అత్యంత కీలకమైన పవర్‌ఫుల్ పోస్టింగ్ ఇచ్చి తన ప్రాధాన్యతను చాటుకుంది. అకున్ సబర్వాల్‌ను రాష్ట్ర శాంతిభద్రతల విభాగం అదనపు డీజీపీ గా నియమించడంతో పాటు, కోఆర్డినేషన్, టెక్నికల్ సర్వీసెస్ విభాగాల అదనపు బాధ్యతలను కూడా అప్పగించింది. ఇక సజ్జనార్ స్థానంలో కొత్త హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా 1995 బ్యాచ్ సీనియర్ ఐపీఎస్ అధికారి మహేష్ మురళీధర్ భగవత్ నియమితులయ్యారు. ఇప్పటివరకు శాంతిభద్రతల విభాగం డీజీపీగా పనిచేసిన ఆయన, గతంలో రాచకొండ కమిషనర్‌గా సుదీర్ఘకాలం పనిచేసిన అనుభవంతో ఇప్పుడు రాజధాని శాంతిభద్రతలను పర్యవేక్షించనున్నారు.ఈ ప్రక్షాళనలో భాగంగా అవినీతి నిరోధక శాఖ , నిఘా, ఆర్టీసీ, పౌరసరఫరాల విభాగాల్లోనూ ప్రభుత్వం కీలక మార్పులు చేసింది. సీనియర్ మహిళా ఐపీఎస్ అధికారిణి చారు సిన్హాను పూర్తిస్థాయి ఏసీబీ డీజీగా నియమిస్తూనే, సీఐడీ డీజీపీగా పూర్తి అదనపు బాధ్యతలు కొనసాగించింది. మల్టీజోన్-1 ఐజీగా ఉన్న ఎస్. చంద్రశేఖర్ రెడ్డిని ఏసీబీ డైరెక్టర్‌గా బదిలీ చేసింది. అలాగే గ్రేహౌండ్స్ ఆపరేషన్స్ డీజీపీగా ఉన్న డాక్టర్ అనిల్ కుమార్‌ను టీజీఎస్ఆర్టీసీ ఎండీగా నియమించగా, ఆర్టీసీ ఎండీగా ఉన్న వై. నాగిరెడ్డిని పౌరసరఫరాల శాఖ కమిషనర్‌గా మార్చింది. ఇక సివిల్ సప్లైస్ కమిషనర్‌గా ఉన్న ఎం. స్టీఫెన్ రవీంద్రను కొత్తగా ఏర్పాటైన తెలంగాణ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్, రోడ్ అండ్ రైల్ సేఫ్టీ బ్యూరో డైరెక్టర్‌గా నియమించగా, మహిళా భద్రత విభాగం డీజీపీగా డాక్టర్ సౌమ్య మిశ్రా, జైళ్ల శాఖ డీజీగా స్వాతి లక్రా బాధ్యతలు చేపట్టనున్నారు.గ్రేహౌండ్స్ డీజీగా విక్రమ్ సింగ్ మాన్, మల్టీజోన్-1 ఐజీగా కార్తికేయ వంటి సమర్థులైన అధికారులను కీలక స్థానాల్లో నియమించడం ద్వారా రేవంత్ రెడ్డి సర్కార్ పోలీసు వ్యవస్థపై తన పట్టును మరింత బిగించినట్లయింది. త్వరలో జరగబోయే పాలనాపరమైన కార్యక్రమాలు, క్షేత్రస్థాయి పర్యటనల నేపథ్యంలోనే ఈ భారీ మార్పులకు శ్రీకారం చుట్టినట్లు స్పష్టమవుతోంది. కొందరు అధికారులకు లూప్ లైన్ పోస్టింగ్‌లతో షాక్ ఇస్తూనే, అకున్ సబర్వాల్, మహేష్ భగవత్, చారు సిన్హా వంటి అధికారులకు కీలక విభాగాల పగ్గాలు అప్పగించడం ద్వారా రాష్ట్ర శాంతిభద్రతలు, అవినీతి నిరోధక చర్యల్లో ప్రభుత్వం సరికొత్త వేగాన్ని ఆశిస్తోందని అధికార వర్గాలు భావిస్తున్నాయి.

పరిగి నేషనల్ హైవే 163 రోడ్డుపై ఘోర రోడ్డు ప్రమాదం

వికారాబాద్,పరిగి నేషనల్ హైవే 163 రోడ్డుపై గురువారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ప్రమాద ఘటన సిసి ఫుటేజ్ లో రికార్డ్ అయింది. నడుచుకుంటూ వెళ్తున్న ఇఫ్రాజ్ (30) అనే వ్యక్తినికారు వెనక నుంచి అతివేగంగా వచ్చి డికొంద. సౌజన్య ఆసుపత్రి ముందు ఎర్పటు చేసిన బారికెట్ పై పై తీవ్రగాయాలతో

తెలంగాణ కాంగ్రెస్ కు కొత్త ఇన్ ఛార్జి ఎవరు?



హైదరాబాద్, తెలంగాణ కాంగ్రెస్ ఇన్‌చార్జ్‌గా పదవి కొన్నాళ్లుగా ఖాళీగా ఉంది. మీనాక్షి నటరాజన్ విదేశాలకు విద్య కోసం వెళ్లడంతో అప్పటి నుంచి ఈ పోస్టుకు ఎవరినీ ఎంపిక చేయలేదు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి మూడేళ్లవుతుంది. ఎన్నికలకు ఇంకా రెండేళ్ల సమయం మాత్రమే ఉంది. మరోసారి గెలవాలంటే కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్ ఛార్జి అవసరమవుతుంది. స్థానికంగా ఉన్న నేతల మధ్య సమన్వయం తేవడంతో పాటు వచ్చే ఎన్నికలకు రోడ్ మ్యాప్ ను సిద్ధం చేయడం వంటివి ఇన్ ఛార్జ్ చూసుకుంటారు. అలాగే గాడి తప్పుతున్న నేతలను సరైన దారిలో పెట్టేందుకు కూడా ఇన్ ఛార్జులు పనిచేస్తారు. దీంతో పాటు ఎప్పటికప్పుడు హైకమాండ్ కు ఇక్కడ జరుగుతున్న విషయాలపై వాస్తవ నివేదికలను అందించడానికి ఇన్ ఛార్జులు దోహదపడతారు.

మీనాక్షి నటరాజన్ తర్వాత ఎవరు ఇన్ ఛార్జి గా వస్తారన్న దానిపై తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో చర్చ జరుగుతుంది. అయితే ఆమె ఉన్నత చదువుల కోసం విదేశాలకు వెళ్లారు. కొత్త ఇన్‌చార్జ్ నియామకంపై కాంగ్రెస్ హైకమాండ్ కసరత్తు చేస్తోంది. కొత్త ఇన్‌చార్జ్ రేసులో అశోక్ గెహ్లోట్, ముకుల్ వాస్నిక్, డాక్టర్ ఎ. చెల్లకుమార్, మాణిక్‌రావు ఠాక్రే వంటి సీనియర్ నేతల పేర్లు పరిశీలనలో ఉన్నట్లు వార్తలు వస్తున్నప్పటికీ, అధిష్ఠానం ఇప్పటి వరకు అధికారికంగా ఎవరినీ కొత్త ఇన్‌చార్జ్‌గా ప్రకటించలేదు. ఎవరిని ఇన్ ఛార్జిగా ప్రకటించాలన్న దానిపై రాహుల్ గాంధీతో చర్చించిన తర్వాత మాత్రమే నిర్ణయం తీసుకోనున్నారు. ఈ రెండేళ్ల కాలం కీలకం. అందుకే ముఖ్యమైన నేతకు ఇన్ ఛార్జి బాధ్యతలను అప్పగించాలని హైకమాండ్ భావిస్తోంది. అయితే అందుకు సమర్థుడైన, తెలంగాణ రాజకీయాలు అవగాహన ఉన్న వారిని ఎంపిక చేస్తే మరొకసారి అధికారంలోకి వచ్చే ఛాన్స్ ఉందని నమ్ముతుంది. తెలంగాణలో ఇప్పటికే బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు బలంగా ముందుకు వెళుతున్నాయి. అధికారంలో ఉండటంతో ప్రభుత్వంపై సహజంగానే ప్రజల్లో అసంతృప్తి ఉంటుంది. దానిని అధిగమించేలా ఈ రెండేళ్ల కాలం పనిచేయాల్సి ఉండటంతో పాటుగా, ప్రభుత్వం, పార్టీ మధ్య సమన్వయం ఉండేలా చూసుకునే సమర్థుడైన నేత కోసం అన్వేషిస్తున్నారని సమాచారం. మరోసారి అధికారం దక్కాలంటే సీనియర్ నేతకు మాత్రమే ఇన్ ఛార్జి పదవి ఇస్తే కొంత తమ పని సులువవుతుందని కాంగ్రెస్ హైకమాండ్ విశ్వసిస్తోంది. వీలయినంత త్వరగా ఇన్ ఛార్జిని ఎంపిక చేయకపోతే తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ మరింత ప్రజల్లో అసంతృప్తికి లోనవుతుందని పార్టీకి చెందిన సీనియర్ నేతలు కూడా ఆందోళన చెందుతున్నారు.

యూపీలో దళిత, ముస్లిం కాంబినేషన్ సెట్ చేసిన ఓవైసీ



లక్నో:ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో మజ్లిస్ చీఫ్ ఓవైసీ తనదైన రాజకీయం చేస్తున్నారు. అసదుద్దీన్ ఒవైసీ, ఆజాద్ సమాజ్ పార్టీ అధ్యక్షుడు, ఎంపీ చంద్రశేఖర్ ఆజాద్ అధికారికంగా రాజకీయ పొత్తును ప్రకటించారు. లక్నో వేదికగా వీరిద్దరూ సంయుక్త మీడియా సమావేశం నిర్వహించి యూపీలో కొత్తగా సామాజిక పరివర్తన మోర్చా పేరిట మూడో కూటమికి తెరలేపారు. ఇండియా కూటమిలో తమకు స్థానం కల్పించాలంటూ సమాజ్‌వాదీ పార్టీ, కాంగ్రెస్‌లకు ఒవైసీ ఇచ్చిన గడువు ముగియడం, అఖిలేష్ యాదవ్ మొండిచేయి చూపడంతో.. ఒవైసీ నేరుగా చంద్రశేఖర్ ఆజాద్‌తో జట్టుకట్టి యూపీలో దళిత-ముస్లిం కాంబినేషన్‌ను సెట్ చేశారు.యూపీ రాజకీయాల్లో దశాబ్దాల పాటు దళిత ఓటుబ్యాంకుకు ఏకైక అధినేత్రిగా వెలుగొందిన బీఎస్పీ అధినేత్రి మాయావతి ప్రభావం ప్రస్తుతం క్షేత్రస్థాయిలో పూర్తిగా కనిపించకపోవడంతో, ఆ రాజకీయ శూన్యతను నగీనా ఎంపీ చంద్రశేఖర్ ఆజాద్ వేగంగా భర్తీ చేస్తున్నారు. ముఖ్యంగా యువ దళిత ఓటర్లలో ఆజాద్‌కు పెరుగుతున్న ఆదరణను గుర్తించిన ఒవైసీ.. ముస్లిం మైనారిటీ ఓట్లను, దళిత ఓట్లను ఒకే గొడుగు కిందకు తెచ్చేందుకు ఈ వ్యూహాత్మక పొత్తు కుదుర్చుకున్నారు. బలహీనవర్గాలు, యువత, రైతుల హక్కుల కోసం తమ కూటమి పోరాడుతుందని ఇరువురు నేతలు స్పష్టం చేస్తూనే, ఇప్పటివరకు దళితులు, ముస్లింలను కేవలం ఓటుబ్యాంకుగా వాడుకున్న ప్రధాన పార్టీలకు గట్టి బుద్ధి చెబుతామని హెచ్చరించారు.ఈ కొత్త కూటమి ఆవిర్భావం ఉత్తరప్రదేశ్ ఎన్నికల్లో ఏ స్థాయి ప్రభావం చూపిస్తుందన్నది ఇప్పుడు జాతీయ రాజకీయాల్లో అత్యంత కీలకంగా మారింది. రాష్ట్రంలోని 403 అసెంబ్లీ స్థానాల్లో పశ్చిమ యూపీ, పూర్వాంచల్ ప్రాంతాల్లోని సంభల్, రాంపూర్, మీరట్, నగీనా, ఆజంగఢ్, బహ్రాయిచ్ వంటి నియోజకవర్గాల్లో దళిత-ముస్లిం ఓట్లు గెలుపోటములను శాసించే స్థాయిలో ఉన్నాయి. గత స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంఐఎం గణనీయమైన సీట్లు గెలుచుకోవడం, పార్లమెంట్ ఎన్నికల్లో చంద్రశేఖర్ ఆజాద్ సత్తా చాటడం వీరి ఆత్మవిశ్వాసాన్ని పెంచింది. ఒకవేళ ఈ కూటమి గణనీయమైన స్థాయిలో దళిత, ముస్లిం ఓట్లను చీల్చగలిగితే.. అది నేరుగా అఖిలేష్ యాదవ్ నేతృత్వంలోని సమాజ్‌వాదీ పార్టీ, కాంగ్రెస్ కూటమి విజయవకాశాలకు భారీ గండికొట్టడం ఖాయమ అంచనా వేస్తున్నారు.మూడోసారి అధికారంలోకి రావాలని చూస్తున్న బీజేపీకి ఒకవైపు, దాన్ని అడ్డుకోవాలని ప్రయత్నిస్తున్న ఇండియా కూటమికి మరోవైపు.. ఒవైసీ-ఆజాద్ జోడీ ఇప్పుడు అతిపెద్ద సవాలుగా నిలిచింది. మాయావతి నిస్తేజంతో విసిగిపోయిన దళితులు, అఖిలేష్ యాదవ్ వైఖరిపై అసంతృప్తితో ఉన్న ముస్లిం వర్గాలు ఈ కొత్త వేదిక వైపు ఆకర్షితులైతే యూపీ ఎన్నికల ఫలితాలు తలకిందులయ్యే అవకాశం ఉంది. కేవలం ఓట్లు చీల్చే శక్తిగానే మిగిలిపోయి బీజేపీకి పరోక్షంగా లాభం చేకూరుస్తారా లేక యూపీ రాజకీయాల్లో ఒక బలమైన ప్రత్యామ్నాయ శక్తిగా అవతరిస్తారా అనేది రాబోయే ఎన్నికల రణరంగంలో తేలనుంది.

తిరుమలకు పోటెత్తుతున్న భక్తులు ఇక తగ్గే అవకాశం లేదా?



తిరుమల: తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. గురువారం అయినా భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. గత మూడు రోజుల నుంచి భక్తుల రద్దీ తిరుమలలో ఎక్కువగా ఉంటూ వస్తుంది. అంతకు ముందు తుపాన్లు, ఆంధ్రప్రదేశ్ లో ఎన్నికలకు సంబంధించి భక్తుల రద్దీ తక్కువగా కనిపించినా దీపావళి పండగ నుంచి తిరిగి భక్తులు అధిక సంఖ్యలో భక్తులు కొండ క్యూ కడుతున్నారు. కంపార్ట్ మెంట్లు దాటి బయట వరకూ క్యూ లైన్లు విస్తరించి ఉన్నాయి. దీంతో భక్తులు ఇబ్బందులు పడకుండా, వారు క్యూ లైన్ లో ఉన్న సమయంలో అవసరమైన అన్ని సేవలను కల్పించాలని తిరుమల తిరుపతి దేవస్థానం నిర్ణయించింది. ఈ జాగ్రత్తలు తీసుకోకుంటే రద్దీ కొత్తేమీ కాదని... ఈరోజు తిరుమలలో భక్తుల రద్దీ కొత్తేమీ కాదు. అప్పుడప్పుడు కొంతగా భక్తుల రద్దీ తగ్గినట్లు కనిపించినా గత రెండేళ్ల నుంచి భక్తుల రద్దీ కొండమీద ఎక్కువగానే ఉంది. ప్రధానంగా యువత తిరుమలకు అత్యధిక సంఖ్యలో వస్తున్నారు. మరొకవైపు తమిళనాడు, కర్ణాటక, కేరళ నుంచి కూడా అత్యధిక సంఖ్యలో భక్తులు తిరుమలకు చేరుకుంటారు. తిరుమలకు చేరుకునే భక్తులు వసతి గృహాలు దొరకక ఇబ్బందులు పడుతున్నారు. వీటిని అధిగమించిందేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు ఎప్పటికప్పుడు నిర్ణయాలు తీసుకుంటున్నారు. వసతి దొరకక ఇబ్బందులు పడుతున్న భక్తుల కోసం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నారు.ఈరోజు తిరుమలలోని వైకుంఠం క్యూ కాంప్లెక్స్ లోని అన్ని కంపార్ట్ మెంట్లు భక్తులతో నిండిపోయాయి. కంపార్ట్ మెంట్లు దాటి బయట శిలాతోరణం వరకూ భక్తుల క్యూ లైన్ విస్తరించింది. సర్వదర్శనం క్యూ లైన్ లోకి ఉదయం టోకెన్లు లేకుండా ప్రవేశించిన భక్తులకు స్వామి వారి దర్శనం పదిహేను నుంచి పద్దెనిమిది గంటల సమయం పడుతుందని తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు తెలిపారు. శీఘ్రదర్శనం టోకెన్లున్న భక్తులకు దర్శనం నాలుగు గంటలకు పైగానే సమయం పడుతుంది. నిన్న తిరుమల శ్రీవారిని 73,392 మంది భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. వీరిలో బతీవం : 33,288 మంది భక్తులు తమ తలనీలాలను సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. నిన్న తిరుమల శ్రీవారి హుండీ ఆదాయం 3.90 కోట్ల రూపాయలు వచ్చిందని అధికారులు తెలిపారు. నిన్న శ్రీవారి లడ్డూ విక్రయాలు 3.71 లక్షలు జరిగాయి. నిన్న శ్రీవారి అన్న ప్రసాదాన్ని 2.38 లక్షల మంది భక్తులు స్వీకరించినట్లు తెలిపారు.

Edited, Printed, Published & owned by KOTAGIRI CHANDRA SHEKAR, Published From, H.NO.5-7-163 PRAKASHAM BAZAR, NALGONDA TOWN, TELANGANA- 508 001, Printed at KOTAGIRI GRAPHICS & KOTAGIRI OFFSET PRINTER, H.NO.5-7-163 PRAKASHAM BAZAR, NALGONDA TOWN, TELANGANA- 508 001. Editor: KOTAGIRI CHANDRA SHEKAR, RNINo. TELTEL/2022/86880, Cell:9440164140